VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

పంపుటి 26 సంచిక 130 | విజయవాడ 4—9—76 శనివారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 1-60	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఈరేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

కండ్లకు రక్షణ కలిగించి అందమును ఇనుమడింపజేయును.

దర్బారు కాటుక (రజిస్టర్డు)

దర్బారు కాటుక, తిలకం

...తయారు చేయువారు...

రాంబీర్ & కంపెనీ, బొంబాయి-4.

ఏజెంట్సు: శ్రీ వెంకటేశ్వర ట్రేడ్ ఏజన్సీస్, విజయవాడ-1 ఫోన్: 771462.

శ్రీ బాజ్‌పాయ్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

కేంద్ర నాయకులతో, విదేశాంగశాఖ సీనియరి నాయకులతో చర్చలు జరిపే నిమిత్తం పాకిస్తాన్‌లోని భారత రాయబారి శ్రీ కె. ఎస్. బాజ్‌పాయ్ నిన్న ఇక్కడికి వచ్చారు.

భారతదేశానికి వచ్చేముందు శ్రీ బాజ్‌పాయ్ పాక్ ప్రధాని భుట్టో, విదేశాంగశాఖ మంత్రి శ్రీ అజీజ్ అహ్మద్ విదేశాంగశాఖ కార్యదర్శి ఆగాషాహీలతో చర్చలు జరిపారు.

శ్రీ బాజ్‌పాయ్ కొద్దిరోజులు ఢిల్లీలో వుంటారని తెలుస్తున్నది.

ప్రథమ డిప్యూటీ ప్రధానిగా నికొలాయ్ టికొనోవ్

మాస్కో, సెప్టెంబరు 3

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ పట్టుబ్యూరో సభ్యులు నికొలాయ్ టికొనోవ్‌ను ప్రథమ డిప్యూటీ ప్రధానిగా నియమించినట్లు టాస్ తెలియజేసింది.

1963 లో ఆయన సోవియట్ ప్లానింగ్ కమిటీ ఉపాధ్యక్షులుగా, 1965లో డిప్యూటీ ప్రధానిగా వున్నారు.

విశాఖజిల్లాలో ఆశాజనకంగావున్న వరిపంట పరిస్థితి

విశాఖపట్నం, సెప్టెంబరు 3

విశాఖపట్నంజిల్లాలో గత వారం విస్తృతంగా వర్షం పడటంతో పంటలు ముఖ్యంగా వరి పరిస్థితి ఆశాజనకంగా వుంది.

ప్రస్తుత వర్షాల పరిస్థితి మరో పక్షం రోజులు కొనసాగితే జిల్లాలో మామూలు 1 34 లక్షల హెక్టార్లకంటే ఎక్కువగా నాట్లు పడగలవని వ్యవసాయశాఖవర్గాలు తెలిపాయి 83 105 హెక్టార్లలో నాట్లు పూర్తయ్యాయని తాడు చెప్పారు.

నర్సీపట్నం డివిజన్‌లో 1271 స్టెరిలైజేషన్లు

నర్సీపట్నం రెవిన్యూ డివిజన్‌లో గత నాలుగు నెలలో 1271 స్టెరిలైజేషన్లు జరిగాయని సబ్‌కలెక్టరు శ్రీ డి. కె వన్వార్ చెప్పారు.

వీటిలో వ్యూబెక్టమీ ఆపరేషన్లు కూడా వున్నాయని ఆయన చెప్పారు.

పారా దుకాణాల వేలంలో రు. 3.29 కోట్ల ఆదాయం

విశాఖపట్నంజిల్లాలో యింతవరకూ 331 పారా దుకాణాల వేలంలో రు. 3 29 కోట్లు వచ్చింది. ఈ సంవత్సరం జిల్లాకు 600 పారా దుకాణాలు కేటాయించడ్డాయి మిగిలిన 169 దుకాణాల వేలం సెప్టెంబరు 10 న జరుగుతుంది.

అలీన ఉద్యమాన్ని పటిష్టం చేసిన కొలంబో శిఖరాగ్రసభ: ప్రధాని అభివర్ణన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

కొలంబో శిఖరాగ్ర మహాసభలో అలీన ఉద్యమానికి మరింత పటిష్టత చేకూరిందని ప్రధాని శ్రీమతిగాంధీ నిన్న ప్రకటించారు

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ జనరల్ బాడీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

మనం ఏమి చేయదలచుకున్నది శిఖరాగ్ర సమావేశంలో మరింత స్పష్టతతో వెల్లడైంది. దానిని మనం అమలుపరచగలమో లేదా అనేఅంశంపై ఎటువంటి నిర్దిష్ట ప్రకటనలు చేయాలి అలీన దేశాలు ఈ సంఘీభావాన్ని సాధించడం, మంచి ప్రకటనలు వెలువరించడమే ఒక పెద్ద విజయమే అని ఆమె అన్నారు.

మహాసభ గందరగోళంలో ముగియగలదని కొలంబో మహాసభ గురించి విదేశీ పత్రికలలో కొన్ని వర్ణనలు అనవసరమైన ఆహోహాలను సృష్టించాయి ప్రారంభం నుండి ఈ మహాసభ విజయవంతం అవుతుందని మనం భావించామని చెప్పారు.

విధానపరమైన అంశాలపై జరిగిన చర్చలలో మరింత సంఘీభావం వ్యక్తమైంది మనం వమైక్యతను ప్రదర్శిస్తే అంతర్జాతీయ వేదికలలో మన బాటి ఏ విధిస్తుందగలమనే నా నమ్మకం గుర్తింపబడింది.

అలీన ఉద్యమం రెండవదశలో మాత్రమే స్వాతంత్ర్యం పొందిన దేశాలు అన్ని విషయాలలోనూ భారత్‌పైపు, జవహర్‌లాల్ నెహ్రూపైపు సహజంగానే చూచారు. భారత్ వారికి సహాయపడింది. ఈ దేశాలలో కూడా అనుభవం గలిగిన నాయకులు వచ్చారు.

పరిస్థితిని అవకాశంగా తీసుకొని భారత దేశం ముందుకు పోవాలని ఎన్నడూ ప్రయత్నించలేదు ప్రతి న్యాయమయిన పోరాటాన్ని మనం నిరంతరం జరపచుతూనే వచ్చాము.

విదేశీయులమనపై పెత్తనాన్ని సాగించాలన్న దోడిని మనం వ్యతిరేకించినట్లుగానే, ఇతరులపై పెత్తనాన్ని సాగించాలని మనంకాంక్షించడం లేదు

పశ్చిమ బరోపా దేశాలతో ఆర్థిక సహకారానికి మనం అధిక ప్రాధాన్యత విస్తాము గణనీయమయిన స్థాయిలోనే ఈ దేశాలతో మన వాణిజ్యం వుంది సోషలిస్టు దేశాలతో మన సంబంధాలు బాగా వున్నాయని ఆమె చెప్పారు.

భారతీయ మేధావులను గురించి ప్రస్తావిస్తూ వారిపై అనేక సంవత్సరాలు విదేశీ ఆధిపత్య ప్రభావం యింకా వుందని అన్నారు.

మన దేశ ప్రజల అలవాటు, చేతలకంటే విదేశాలలోని వారిఅలవాటు, చేతలు మరింత తెలివయినవని వారు భావిస్తున్నారని ఆమె అన్నారు

ముఖాముఖికి పోర్డ్, కార్టర్ అంగీకారం

వాషింగ్టన్, సెప్టెంబర్ 3

నవంబర్ 2 న అధ్యక్ష ఎన్నికలలో నాలుగు బహిరంగ చర్చలకు అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డు, డెమొక్రటిక్ అభ్యర్థి జిమ్మీ కార్టర్ అంగీకరించారు.

సెప్టెంబర్ 23 న మొట్టమొదట ముఖాముఖి దేశమంతటా టెలివిజన్‌లో ప్రసారం చేస్తారు. ఏ పార్టీకీ చెందని మహిళా ఓటర్ల సంఘం ఏర్పరచిన సమావేశంలో రెండు పార్టీల ప్రతినిధులూ పై విషయం అంగీకరించారు.



బొంబాయిలోని యస్ యన్. డి టి. (శ్రీమతి నాతిబాయి దామోదర్ ఠాకర్సీ) భారత మహిళా విశ్వవిద్యాలయ వజ్రోత్సవాలను పురస్కరించుకొని తంతి తపాలాశాఖ నేడు విడుదల చేసిన 25 పైసల ప్రత్యేక స్టాంపు నమూనా.

శ్రీ నారాయణరావు ఎన్నిక చెల్లుబాటు

సుప్రీంకోర్టు ధృవీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

వరుదూరు నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు 1972 మార్చిలో ఇండిపెండెంటుగా ఎన్నికైన శ్రీ యస్. నారాయణరావు ఎన్నిక చెల్లుతుందని సుప్రీం కోర్టు నేడు తీర్పు యిచ్చింది.

ఆయన ఎన్నిక చెల్లనేరదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యిచ్చిన తీర్పును సుప్రీం కోర్టు కొట్టివేసింది.

అఖిల భారత అభివృద్ధి మహాసభకు చురుకుగా సన్నాహాలు

రాష్ట్రపతి ప్రభృతులచే సందేశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

ఇండోర్‌లో సెప్టెంబరు 17 నుండి 19 వరకూ జరుగనున్న 20 అంశాల కార్యక్రమం, జాతీయాభివృద్ధిపై అఖిల భారత మహాసభకు చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి.

ఇప్పటికే అనేకమంది రాజకీయ ప్రముఖులు మంచి మహాసభకు సందేశాలందాయి

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ తన సందేశంలో మహాసభ విజయవంతం కావాలని కాంక్షిస్తు మహాసభ కర్తలు నిర్మాణాత్మకంగా, కృషివరంగా వుండగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రి శ్రీ వి. వి. గిరి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలం వెంగళరావులు కూడా సందేశాలు పంపారు.

మంత్రుల జీతాలకు ఆదాయపు పన్ను మినహాయింపు

మధ్యప్రదేశ్‌లో

భోపాల్, సెప్టెంబర్ 3

మధ్యప్రదేశ్‌లో కూడా హిమాచల్ ప్రదేశ్‌లో వలె మంత్రులకు యిచ్చే జీతాలు, అలవెన్సులను ఆదాయపు పన్ను నుండి మినహాయించినట్లు రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది.

ఆదాయపు పన్నును ప్రభుత్వ జమా నుండి చెల్లించడం జరుగుతుందని ఈ విధానం 1974 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వస్తుందని ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

నిన్న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన రు. 50 81 కోట్ల అనుబంధ బడ్జెట్‌లో మంత్రుల జీతాలపై ఆదాయపు పన్ను చెల్లించేందుకు రు 2 50 లక్షలు కేటాయించడం జరిగింది.

యిందుపై ఒక ప్రత్యేక సవరణ బిల్లును ప్రస్తుత శాసనసభ సమావేశాలలో ప్రవేశపెట్టడం జరుగుతుంది.

భారత్‌కు ఆప్తమిత్రం మంగోలియా

ఉలన్‌బాటర్‌కు బయలుదేరి వెళుతూ శ్రీ చావన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

మంగోలియాలో అధికార పర్యటనకై విదేశాంగ మంత్రి శ్రీ వైబి చావన్ నిన్న బయల్దేరి వెళ్ళారు.

"ఆసియాలో మనకు పురాతన మిత్ర పోషకిష్టు దేశాల్లో మంగోలియా ఒకటి మనకు ద్విపక్ష వార్షిక స్థాయి సమావేశాల సాంప్రదాయముంది" అన్నారు.

గత ఏడాది యిక్కడ పర్యటించిన మంగోలియా విదేశాంగ మంత్రి అహ్వానం మేరకు యీ పర్యటన జరుపుతున్నామన్నారు.

ద్విపక్ష సంబంధాల అభివృద్ధిపై అంతర్జాతీయ పరిస్థితిపై మంగోలియా నాయకులతో చర్చిస్తానన్నారు. మంగోలియాలో భారత్ శాస్త్రాన్ని నాటి రాజకీయ చారిత్రక సాంస్కృతిక సంబంధాలున్నాయన్నారు

మంగోలియా వెళ్ళేటప్పుడు మార్గం మధ్యంలో మాస్కోలో సమావేశాలు ఏర్పాటుచేయాలని ప్రస్తావించగా ప్రస్తుతానికి ఎలాంటి సమావేశాలూ ఉద్దేశించలేదు, కాని వెళ్ళేటప్పుడు, తిరుగు ప్రయాణంలోను మాస్కోలో ఆగుతున్నాను" అన్నారు.

ఉపవిదేశాంగమంత్రి శ్రీ బిపిన్ పాల్ దాస్, విదేశాంగ కార్యదర్శి శ్రీ జగత్ మెహతాలు భారత్‌లోని మంగోలియా రాయబారి పిర్యోలిద్దారు. శ్రీ చావన్ వెంట విదేశాంగ కార్యదర్శి వెళ్లాడి ఉన్నారు.

సెప్టెంబరు 10 న ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి మహాసభ

బెల్లంపల్లి, సెప్టెంబరు 3

ఆదిలాబాదుజిలా అభివృద్ధి మహాసభ ఈ నెల 10వ తేదీన మంచిర్యాలలో జరుగుతుంది రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి మహాసభను ప్రారంభిస్తారు. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లు మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

మహాసభలో శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేముఘాట శ్రీకృష్ణ, శాసన మండలి కమ్యూనిస్టు పక్షనేత శ్రీ ఎల్. మహేంద్ర, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డి, జిలా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ గంగారాం, జిల్లాకు చెందిన అంకరు శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, పలువురు మేధావులు పాల్గొంటారు.

రాష్ట్ర విద్యుత్ పథకాలపై రాజ్యసభలో బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

రాష్ట్ర విద్యుత్ బోర్డులకు, జనరేటింగ్ కంపెనీలకు కోటి రూపాయలకు పైగా పెట్టుబడిగల పథకాలను చేపట్టినట్లయితే వాటిని కేంద్ర విద్యుత్ బోర్డు ఆమోదానికి పంపించడానికి వీలు కల్పించే బిలును ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

ఈ పథకాలు జాతీయ విద్యుత్ విధానం పరిధిలో ఉన్నట్లు హామీ పొందాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రావతరణ నాటికి కొత్త తాలూకాలు

పంచాయతీరాజ్ శాఖ మంత్రి లక్ష్మణదాసు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 3

రాష్ట్రంలో రెవిన్యూ తాలూకాలు, పంచాయతీ బ్లాక్‌ల విలీనీకరణ ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నాటికి (నవంబరు - 1) జరుగుతుందన్న ఆశాభావాన్ని పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు నేడువ్యక్తంచేశారు

ఇది జరిగితే రెవిన్యూశాఖ, పంచాయతీరాజ్ శాఖల మధ్య సమన్వయం ఏర్పడటంతోబాటు మొట్టమొదటి సారిగా ప్రభుత్వం తాలూకా కార్యాలయాలపై అధికార ప్రజాప్రతినిధులకు అధికారాలు సంక్రమిస్తాయని నేడు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 183 తాలూకాలు, 17 స్వతంత్ర ఉపతాలూకాలు, 9 అధీన ఉపతాలూకాలు వున్నాయి. పంచాయతీరాజ్ పాలనక్రింద 324 బ్లాకులు వున్నాయి. ఇందులో 24 పూర్తిగా గిరిజన బ్లాకులు. అవి విలీనీకరణలోకి రావు అంటే 300 బ్లాకులు కలుపుతూ తాలూకాల పునర్విభజన జరుగుతుంది.

ప్రస్తుతానికి దాదాపు 240 తాలూకాలు ఏర్పడవచ్చునని ఆయన చెప్పారు.

నవంబరు ఒకటి రాష్ట్ర అవతరణ దినోత్సవం. పంచాయతీరాజ్ వ్యవస్థ అవతరణ దినోత్సవంకూడా. ఆ రోజుకి విలీనీకరణకు సంబంధించి ఎల్లాం విన్నయంజరిగిపోవాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

రెవిన్యూ శాఖ వారు ఒకవారం రోజులో తాలూకాల విభజన పూర్తి చేస్తారని భావిస్తున్నారు ఆ తరువాత పంచాయతీరాజ్ శాఖ ఏ తాలూకాల క్రింద ఏ బ్లాకులు విలీనం చేయాలో నిర్ణయిస్తుంది.

సమితులలో ప్రస్తుతం వున్న అదనపు సిబ్బందిని కొత్తగా ఏర్పడే తాలూకాలకు బదిలీ చేస్తారు. దీనివల్ల ఉద్యోగ నియామకాల కోసం అదనపు వ్యయమేమీ అవసరం వుండదు అని ఆయన చెప్పారు.

గ్రామ స్థాయిలో ఇప్పటికే కొన్ని చోట్ల రెవిన్యూ గ్రామాలు, పంచాయతీ గ్రామాలు ఒకటిగా లేదనీ వున్నాయి. వాటిని కూడా ఏకీకృతం చేయడం జరుగుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇటీవల రాష్ట్ర శాసనసభలో ఆమోదించిన రెండు పంచాయతీరాజ్ సవరణ చట్టాలకు గవర్నర్ ఆమోదం లభించింది. ఆ చట్టాల ఆధారంగా నిబంధనలు రూపొందించేందుకు కొంత గడువు అవసరమవుతుందని మంత్రి చెప్పారు.

సాధ్యమైనంత త్వరలో పంచాయతీ ఎన్నికలు

మంత్రి శ్రీలక్ష్మణదాసు వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 3

శాసనసభలో ఆమోదించిన పంచాయతీరాజ్ సవరణ చట్టాల నిబంధనల రూపకల్పన, తాలూకాల, బ్లాకుల విలీనీకరణ జరిగిన అనంతరం సాధ్యమైనంత త్వరలోనే పంచాయతీసంస్థలకు ఎన్నికలు జరపాలని ప్రభుత్వం పట్టుదలతో వుందని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మణదాసు చెప్పారు. కనీసం మూడునెలలు అందుకు అవసరమవుతుందని అన్నారు.

ఎన్నికలు జరిగేవరకు ఈ మధ్యలో పంచాయతీ సంపదకు సలహాసంఘాలు వేసే ఆలోచన ఏదీ లేదని మంత్రి, పునరుద్ఘాటించారు.

కేంద్ర అమ్మకంపన్ను సవరణ బిల్లుకు మరికొన్ని సవరణలు

కేంద్రానికి కేరళ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

సంవత్సరానికి రు. 23 కోట్లను కేరళ రాష్ట్రం నష్టపోకుండా చూసేందుకు, పార్లమెంటు చేసిన చట్టంగా ఆమోదించబడనున్న కేంద్ర అమ్మకం పన్నుల సవరణ బిల్లు 1976 లో అనవసరమైన సవరణలు లేకుండా ఎంచేగా కేరళ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

కేంద్ర అమ్మకం పన్ను సవరణ బిల్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తుంది. కేరళ నుండి ప్రస్తుతం అరిగే ఎగుమతులన్ని మిరియాలు, అల్లం, యాలకులు, జీడిపప్పు వంటి కోటాల పరిధిలో వీటిపై పన్నులవల్ల రాష్ట్ర ప్రభుత్వం రు. 23 కోట్ల ఆదాయం పొందుతుంది. సవరణ బిల్లువల్ల వీటిపై అమ్మకంపన్ను మినహాయింపు జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె యం. మణి తెలిపారు.

ప్రధాని శ్రీమతిగాంధీ, కేంద్రమంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ, శ్రీ పి. ఎ. సయీద్ అహ్మద్, శ్రీ ఎ. సి, జార్జీలను తాను కలుసుకున్నానని కేరళ పరిస్థితిని ప్రధానమంత్రి బాగా అవగాహన చేసుకున్నారని ఆయనన్నారు.

కేంద్ర అమ్మకం పన్నుల చట్టానికి మరో సవరణ తీసుకవస్తేనే శాశ్వత పరిష్కారం కుదురుతుందన్నారు.

ఫ్రాన్స్‌నుండి పాక్‌చే పెద్ద ఎత్తున ఆయుధాలు కొనుగోలు

లండన్, సెప్టెంబరు 3

పాకిస్తాన్, ఫ్రాన్స్ నుండి యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, పటీ మెరీన్ మిసైలను కొనుగోలు చేస్తున్నట్లు యుద్ధవ్యూహానికి వ్యవహారాలకు సంబంధించిన అంతర్జాతీయ సంస్థ తెలియజేసింది.

"1976 77లో సైనిక సమతూకం"అన్న అంశంపై సంస్థ తయారు చేసిన నివేదికలో పై విషయాన్ని తెలిపింది. చైనా మరో మూడు డివిజన్లు సైన్యాన్ని - 2 లక్షల 50 వేలు పెంచుకున్నట్లు తెలిపింది

చైనా తన రక్షణ దళానికి పెద్ద ఎత్తున పటీ మెరీన్లు మిసైల్ నిర్వహణకు నౌకలను సమకూర్చుకుంటున్నట్లు తెలిపింది అణు కార్యక్రమాన్ని నెమ్మదిగా కొనసాగిస్తున్నట్లు తెలిపింది.

ధవళేశ్వరంవద్ద గోదావరి నీటిమట్టం

రాజమండ్రి, సెప్టెంబరు 3

ధవళేశ్వరం ఆనకట్టవద్ద గోదావరి నీటి మట్టం నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు 16.4 అడుగులు వుంది, గోదావరి వంతెన వద్ద 60 అడుగులు వుంది.

వల్లపు ప్రాంతమైన పుష్కరాల పేటలో 1000కుటుంబాలను గంధర్వ భోటీయించి, ప్రభుత్వ కాలేజీ, యితర స్కూళ్ళలో వసతి ఏర్పాటు చేశారు. (వి. వి.)

ఆర్థిక కార్యక్రమంఅమల్లో కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొనేవిధంగా చర్యలు

త్వరలో చేపట్టనున్నట్లు పి. సి. సి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబరు 3

ప్రధాని 20 సూత్రాల ఆర్థిక పథకం అమలు కార్యక్రమంలో కాంగ్రెసు కార్యకర్తలంతా భాగస్వాములు కావడానికి తోడ్పడే రీతిలో త్వరలో తర్ఫీదు చేపట్టనున్నట్లు అధికార వర్గంతో నాలుగు రోజుల పాటు చర్చలు జరిపి ఢిల్లీ నుండి నేడిక్కడికి చేరుకున్న ఎ. సి. సి అధ్యక్షులు శ్రీ టి. సుబ్బయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి రామచంద్రారెడ్డి ప్రకటించారు.

ఎ ఐ సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ అంతులేతో నిర్మాణ పనుల్లో చర్చించిన అనంతరం శ్రీ వి. టి. శ్రీ బాదువా, ఢిల్లీ పి. సి. సి రాయకులను కలుసుకున్నట్లు వారు తెలియజేశారు.

రాష్ట్రానికి చెందిన పలువురు పార్లమెంటు సభ్యులు, మంత్రులు, ఎ. సి. సి. సి. సూచన మేరకు పలువురు వ్యక్తం చేశారని ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటించారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఆర్ వెంకటేశం రాజీనామా తమ కింత వరకు అందలేదని, అతనే నగర కాంగ్రెసు అధ్యక్షుడిగా కొనసాగుతారని కూడా ఆయన తెలియజేశారు.

ఎ. ఐ సి. సి అడ్‌హాక్ కమిటీ ఈ నెల 17వ తేదీ సమావేశం కానున్నది

ఇప్పటివరకు గాంధీ భవన్‌ను ఆక్రమించుకున్న కొన్ని కార్యాలయాలకు వుద్వాసన పలుకుతున్నట్లు తెలియవచ్చింది.

కేప్ టౌన్ పోలీసుకాల్పుల్లో ఇద్దరునల్లజాతీయులమృతి

జాత్యహంకార ప్రభుత్వానికి నిరసనగా 3 వేల మంది విద్యార్థుల ప్రదర్శన

జోహన్స్‌బర్గ్ సెప్టెంబరు 3

దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాత్యహంకార విధానాలకు నిరసనగా కేప్‌టౌన్‌లో ప్రదర్శన జరుపుతున్న 3 వేల మంది శ్వేతేతర విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు మరణించారు. మరొకరు గాయపడ్డారు ప్రదర్శనలో చేరేందుకు వందలాది మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి కేప్‌టౌన్‌కు చేరుకుంటూనే వున్నారు.

జాత్యహంకార ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోవెటాలో ఆందోళన ప్రారంభమైన తరువాత శ్వేతజాతి ఎజెంటు అధికంగా విస్తరించే ఈ ప్రాంతంలో ప్రప్రథమంగా నిన్న నిరసన ప్రదర్శనలు జరిగాయి

వేలాదిమంది పెద్దాలు 500 మంది పోలీసు రిజర్వ్ దళాలు ఎంత దైర్యంగా నిమ్మెచిస్తున్న సందర్భంలో నే కేప్‌టౌన్‌లో ఈ ప్రదర్శన జరిగింది పమ్మెవల్ల రణరంగం పోయింది

800 మంది అరెస్టు

దక్షిణాఫ్రికా ఇటీవలి వారాలలో నల్లజాతి నాయకులను పెద్దఎత్తున అరెస్టు చేస్తున్నారు ఇంతవరకు 800 మందిని అరెస్టు చేయడం జరిగిందని వివరణ జరిపకుండా ఇంకా అనేకమందిని నిర్బంధంలో వుంచారని తెలుస్తున్నది.

బీరుట్ కాల్పులలో సూడాన్ సైనికులకు గాయాలు

బీరూట్, సెప్టెంబరు 3

తూర్పు, పశ్చిమ బీరూట్‌ల మధ్య ఒక కేంద్రం వద్ద మితవాదుల పైకి సికులు జరిపిన కాల్పులలో అబ్‌లీగ్ శాంతిపర్యవేక్షక దళాలకు చెందిన 8 మంది సూడాన్ సైనికులకు గాయాలు తగిలాయి.

ఆ కేంద్రంవద్దగల మ్యూజియంను కాపలాకాసే బాధ్యతను సోవియట్ సైనికుల నుండి సూడాన్ సైనికులు స్వీకరిస్తుండగా మితవాదులు వారిపై కాల్పులు జరిపారు

మితవాదులకు గట్టి కేంద్రమైన నగరం తూర్పు రంగంనుండి మితవాదులు కాల్పులు జరిపారని తెలుస్తున్నది.

అయితే ఈ విషయంపై వ్యాఖ్యానించేందుకు సూడాన్ అధికారులు తిరస్కరించారు

ఇది ఇలా వుండగా బీరూట్ వీధులలో గత రాత్రి అంతా పోరాటం కొనసాగింది.

రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే వర్జీనియా పుగాకు పండించుకొనేందుకు అనుమతి

పుగాకు బోర్డు అధ్యక్షులు శ్రీ మురళీధరరావు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 3

ఆంధ్రప్రదేశ్‌లో పూ - కూర్చోర్డ్ వర్జీనియా పుగాకు పండించే ప్రాంతాలనన్నిటినీ రిజిస్ట్రేషన్‌లో క్రమబద్ధం చేయడం జరుగుతుందని రాష్ట్ర పుగాకు బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎన్ కె. మురళీధరరావు నేడొక ప్రకటనలో తెలియచేశారు.

పుగాకు బోర్డులో రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా ఎవరూ పూ కూర్చోర్డ్ వర్జీనియా పుగాకును పండించరాదని, అది చట్ట విరుద్ధమని ఆయన తెలిపారు.

రిజిస్ట్రేషన్‌కు విర్జీన దరఖాస్తు ఫారాలను సరఫరా చేసేందుకు 19 తాలూకా ఆఫీసు కేంద్రాలు, ఒక పంచాయతీ సమితి కేంద్రాన్ని బోర్డు ఎంపిక చేసినదని శ్రీ మురళీధరరావు చెప్పారు.

నల్లగొండ టూములో గత సంవత్సరం ఎన్ని ఎకరాలలో పండించారో ఈ సంవత్సరంకూడా అన్ని ఎకరాలలోనే పండించాలనే నియమాన్ని బోర్డు తీసుకుందని, తెలిక టూముల విషయంలో దరఖాస్తులన్నీ తీసుకొని బోర్డుతో రిజిస్ట్రేషన్ చేయడానికి పరిశీలించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం పండించదలచుకున్న రైతులకు దరఖాస్తు ఫారాలను తాలూకాఆఫీసు కేంద్రాలనుండి సరఫరా చేయాలనీ బోర్డు నిర్ణయించిందని ఆయన చెప్పారు. తాలూకా కేంద్రాలకు వెళ్ళలేనివారు గుంటూరులోని బోర్డు ప్రధానకార్యాలయం నుండి పోస్టుద్వారానైనా తెప్పించుకోవచ్చునని ఆయన చెప్పారు.

దరఖాస్తులు సరఫరాకు ఎంపిక చేసిన తాలూకా ఆఫీసు కేంద్రాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

గుంటూరు, నరసరావుపేట నందిగామ, విజయవాడ, భద్రాచలం, బూర్గంపాడు, కొవ్వూరు, పోలవరం, రాజమండ్రి, అత్తకూరు, కావలి, ఉదయగిరి, అద్దంకి, చీరాల గిద్దలూరు, కందుకూరు, ఒంగోలు దర్శి, కనిగిరి, మహాదేవపురం, సమితి కేంద్రం

కందుకూరు, అద్దంకి ఒంగోలు తాలూకాలలో పొలాలున్న రైతులకు సెప్టెంబరు 6 నుండి 9 వరకూ అద్దంకి, కందుకూరు ఒంగోలు తాలూకా ఆఫీసులలో బోర్డు వుద్యోగులు పరఫరా చేయబడతాయి.

కేంద్ర అమ్మకంపన్ను సవరణ బిల్లుకు మరికొన్ని సవరణలు

కేంద్రానికి కేరళ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

సంవత్సరానికి రు. 23 కోట్లను కేరళ రాష్ట్రం నష్టపోకుండా చూసేందుకు, పార్లమెంటు చే చట్టంగా ఆమోదించబడనున్న కేంద్ర అమ్మకం పన్నుల సవరణ బిల్లు 1976 లో అనవసరమైన సవరణలు లేకుండా ఎంచేగా కేరళ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

కేంద్ర అమ్మకం పన్ను సవరణ బిల్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తుంది. కేరళ నుండి ప్రస్తుతం అరిగే ఎగుమతులన్ని మిరియాలు, అల్లం, యాలకులు, జీడిపప్పు వంటి కోటాల పరిధిలో వీటిపై పన్నులవల్ల రాష్ట్ర ప్రభుత్వం రు. 23 కోట్ల ఆదాయం పొందుతుంది. సవరణ బిల్లువల్ల వీటిపై అమ్మకంపన్ను మినహాయింపు జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె యం. మణి తెలిపారు.

ప్రధాని శ్రీమతిగాంధీ, కేంద్రమంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ, శ్రీ పి. ఎ. సయీద్ అహ్మద్, శ్రీ ఎ. సి, జార్జీలను తాను కలుసుకున్నానని కేరళ సమస్యను ప్రధానమంత్రి బాగా అవగాహన చేసుకున్నారని ఆయనన్నారు.

కేంద్ర అమ్మకం పన్నుల చట్టానికి మరో సవరణ తీసుకవస్తేనే శాశ్వత పరిష్కారం కుదురుతుందన్నారు.

కొత్తబాట

(రాజకీయ వారపత్రిక)

సెప్టెంబరు 3 వ తేదీ సంచిక విశేషాలు

1. బెంగాల్ ప్రఖ్యాత విప్లవ కవి కాజీ నజరుల్ ఇస్లామ్ రచనలు - జీవితం —శ్రీ పట్టాభి
2. పంజాబ్ గ్రామీణ శ్రామిక ప్రజల సమీకరణలో కమ్యూనిస్టు పార్టీ విజయం. —కామ్రేడ్ మల్లికార్జున్ గోపి
3. జాతీయాభివృద్ధిసాధనలో వ్యవసాయ కార్మికవర్గపాత్ర —శ్రీ యల్లమంద రెడ్డి
4. పునాది సాయి నిర్మాణం - వివిధ జిల్లాల్లో వ్యవసాయ కార్మిక సంఘ సన్నాహాలు
5. కృష్ణ చైతన్య సంఘం మాటున మతోన్మాదులు, విదేశీ శక్తుల కార్యకలాపాలు —రాజధాని లేఖ

విశాలాంధ్ర

1976 సెప్టెంబరు 4 శనివారం

ప్రపంచ హిందీ సదస్సు

మన్రీషస్‌లో యిటీవల జయప్రదంగా ముగిసిన ప్రపంచ హిందీ ద్వితీయ సదస్సు హిందీ భాష ప్రాచుర్యానికి సజీవ తార్కాణం. భారతదేశం నుండి 250 మంది ప్రతినిధులు హాజరు కాగా, శ్రీలంక, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, పశ్చిమజర్మనీ, జెకోస్లోవేకియా, అమెరికా, స్వీడన్, కీన్యా, మలావి, టాంజానియా తదితర దేశాలనుండి మరో 250 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

నాగపూర్‌లో ప్రప్రథమ హిందీ సదస్సు జరిగిన నాటి నుండీ ప్రపంచ వ్యాపితంగా హిందీ భాషా ప్రచారానికి ఇతోధిక మైన కృషి జరుగుతున్నది. ప్రపంచంలో మాట్లాడే భాషలలో హిందీకి తృతీయస్థానం లభిస్తున్నదంటే ఆ భాష విశిష్టత, విస్తృతి మొదలైనవే చెబుతున్నాయి. ప్రతి సంవత్సరం హిందీ సాహిత్య సమ్మేళన పరీక్షలకు ఆఫ్రికా దేశాలతో సహా పలు దేశాలకు చెందిన 10 వేల మంది విద్యార్థులు హాజరవుతున్నారని నాగరిక ప్రచారణి సభ కన్వీనర్, హిందీ సాహిత్య సమ్మేళన ప్రచార మంత్రి డాక్టర్ రత్నాకరపాండే వెల్లడించారు.

మారిషస్ సదస్సు హిందీ భాషా విస్తృత ప్రచారానికి అనేక సూచనలు చేసింది. ఐ. రా. స. లో హిందీ భాషకు ప్రాణిధ్యం యివ్వాలన్న కోర్కెతో సహా పలుఅంశాలు అమలు జరిగితే హిందీ భాషా ప్రాచుర్యానికి మరింత దోహదపడగలవు పాఠశాలల నిర్వహణ, గ్రంథప్రచురణలు, సాహిత్యసమ్మేళనాలు, వార్తాపత్రికల విస్తృత వ్యాప్తి తదితర అనేక మార్గాల ద్వారా హిందీని ఉపయోగిస్తూ వివిధ స్నేహదేశాల మధ్య ప్రజల మధ్య భాషాపరమైన అవరోధాలు తొలగించడానికి, తద్వారా ప్రపంచ ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలు, అవగాహన పెంపొందించడానికి సర్వులూ కృషిచేయాల్సివుంది.

దశాబ్దాలుగా పరాయిపాలన క్రింద మగ్గిన అనేకదేశాలు పరాయి భాషా దాస్యానికి గూడా తలొగ్గవలసిన దృష్ట్యా స్థానిక భాషా అభివృద్ధి విశేషం జరగలేదు. భారతదేశం గూడా యీ విషవలయంలో చిక్కుకొనక తప్పలేదు. ఈ లోటును పూడ్చడానికి స్వాతంత్ర్యానంతర దినాల్లో తీవ్రమైన కృషి జరుగుతున్నది. ఆ కృషిలో భాగమే హిందీని జాతీయ సంధానభాషగా చేయడం, ప్రాంతీయ భాషల వికాసానికి, అభివృద్ధికి ప్రాధాన్యతలు యివ్వడం లాంటి చర్యలు.

హిందీ భాషను సంధాన భాషగా నిర్ణయించిన నాటినుండీ దానిని సరళమైనదిగా, సజీవమైన భాషగా మార్చడానికి తద్వారా భారత ప్రజల సమ్మేళనతను, సమైక్యతను ప్రోదిచేయడానికి అహర్నిశం కృషి జరుగుతున్నది. భాషాభివృద్ధికి సంబంధించి సాధించాల్సిన ప్రగతి యింకా ఎంతో వున్నది. శాసనాలలో, విద్యా వ్యవహారాలలో, పరిపాలనా యంత్రాంగ విషయాలతో పాటు అనేక దైనందిన వ్యవహారాల్లో హిందీని అధికారభాషగా, సంధాన భాషగా విస్తృతంగా ఉపయోగించేందుకు, ఆధునికమైన, సాంకేతిక, పారిభాషిక పదాలతో దానిని సుసంపన్నం చేయడానికి ఇతోధిక కృషి అవసరం.

సంపద్వంతమైన, కీర్తియశస్సులను సంతరించుకొన్న అనేక మంది మహా పండితులు, కవులు, రచయితలు తమ భావ, భాషా సముచ్చయాలతో మెరుగులు దిద్దిన హిందీ తోపాటు యితర భారతదేశ ప్రాంతీయ భాషల సమగ్రాభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల, ఇతర భాషా సంస్థల నిర్విరామసేవ, కృషి ఎంతెగానో అవసరం.

విద్యార్థి ఫెడరేషన్ విప్లవ సాంప్రదాయం

భారతదేశ విద్యార్థి ఉద్యమ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ పాత్ర అదర్శప్రాయమైంది. నాటి నుండి నేటి వరకు అటు విద్యార్థి ఉద్యమ నిర్వహణలోను, ఇటు ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనడంలోను అసామాన్యమైనపాత్ర నిర్వహిస్తూ వస్తూంది.

1936 వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ చొరవతో స్వాతంత్ర్యోద్యమజ్వాలల్లో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్భవించింది. ప్రారంభ సభకు నాటి జాతీయ నాయకులలో ముఖ్యులైన మహమ్మదాలీ జిన్నా అధ్యక్షత వహించారు.

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభించారు. విద్యార్థి ఫెడరేషన్ అనాడు దేశ స్వాతంత్ర్య పోరాటంలో ముందుకు ఉరుకుతున్న విద్యార్థి లోకానికి ఒకవిద్యాగణ రూపాన్ని యిచ్చింది. రాజకీయ లక్ష్యాన్ని కల్పించింది.

ఆంధ్రరాష్ట్రంలో అతివాద భావాలు కల విద్యార్థులు 1927 వ సం॥ నుండి ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి సంఘం పేరుతో పనిచేస్తున్నారు. అనిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆవిర్భావంతో యీ సంఘం కూడ ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్‌గా రూపొందింది. 1937 వ సం॥ లో గుంటూరులో మొదటి మహాసభ జరుపుకున్నది. అయితే అంతకు పూర్వం ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి సంఘం పేరుతో 12 వ మహాసభ జరిగి ఉండి ఉండవచ్చు. ఆ ప్రథమ మహాసభను 13 వ మహాసభగా పరిగణించారు.

అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర ప్రాంతం, మద్రాసు రాష్ట్రంలో కలిసి ఉండేది. అందువల్ల ఆ మహాసభ ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి పేరిట శిక్షణ, రాష్ట్ర దినోత్సవం జరుపుటకు పిలుపు యిచ్చింది.

జాతీయోద్యమ ప్రవంతిలో అర్థవంతమైన విద్యార్థి ఫెడరేషన్ యొక్క ప్రధాన విధానం సామ్రాజ్యవాద వ్యతిరేకపోరాటం. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం. అలాగే జాతీయ విద్యా విధానం మారాలి. జాతీయ, శాస్త్రీయ, సాంకేతిక, ప్రజా స్వామిక విద్యా విధానం ప్రవేశపెట్టాలి. డిటెన్షన్ విధానం రద్దు చేయాలి. విద్యాలయాల్లో సదుపాయాలు పెంపొందించాలి. తదితర సమస్యలు కూడ తీసుకొని పని చేయసాగింది.

అప్పట్లో ఆంధ్ర ప్రాంతంలో గుంటూరు జిల్లా, కాకినాడ, విశాఖపట్నం, అనంతపూర్‌లో మాత్రమే కళాశాలలు ఉండేవి. నెల్లూరు జిల్లాలో జిల్లాకొక ఒక హైస్కూలు ఉంటే, మెట్ట ప్రాంతాలలో అవి కూడ ఉండేవి కావు.

విద్యార్థి ఫెడరేషన్ నిర్మాణం జిల్లా నుండి జాతీయ స్థాయి వరకు విద్యార్థి ఫెడరేషన్ పేరుతో ఉండేది. విద్యాలయాల్లో విద్యార్థి యూనియన్లు ఉండేవి. ఏ రాజకీయ విభేదం లేకుండా విద్యార్థులంతా విద్యార్థి యూనియన్‌లోను, తద్వారా విద్యార్థి ఫెడరేషన్‌లోను సభ్యులుగా ఉండేవారు. విద్యార్థి ఫెడరేషన్ దేశంలోని విద్యార్థులందరికీ ఏకైక విద్యార్థి సంస్థగా ఉండి పని చేసేది.

డిటెన్షన్ వ్యతిరేక సమ్మె పోరాటాలు

డిటెన్షన్‌లకు వ్యతిరేకంగా, విద్యార్థులల్లో పదుపాయాల కోసం, రాజకీయ ఖైదీల విడుదల కోసం, 1937-38 సం॥ లలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ పోరాటాలు సాగించింది. ఆ విద్యార్థి ఉద్యమ ప్రవంతికి కొందరు విద్యాధికారులుమాత్రం కొన్ని సమస్యలు పరిష్కరించేందుకు అంగీకరించారు. డిటెన్షన్‌లు ఎత్తివేయబోయినప్పటికీ అమలులో కొంత వడలింపు ఏర్పడింది.

అదే కాలంలో కొత్తపట్నం, మంతెన వారిపాలెంలో నిర్వహించిన జేవనిరాకరణ తరగతులు విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్త

శ్రీ కొల్లి నాగేశ్వరరావు

లలో రాజకీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు తీసుకున్న కార్యక్రమంలో పరిపక్వతనొందాయి, అలాగే వేసవి సెలవులలో అనేక గ్రామాలలో మద్యపాన విద్యా పాఠశాలల ద్వారా ప్రజలలో విద్యా బోధన, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రచారం సాగించే వారు.

ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతం దేశ స్వాతంత్ర్యానికి పూర్వం హైదరాబాదు సంస్థానంలో ఉండేది. ఒక పైపున బ్రిటిష్ వారి పాలనలోనే పాక్షిక నవాబులు కొరవడ్డారనుకుంటుంటే, మరియొకవైపున హైదరాబాదు సంస్థానంలో పరిస్థితులు మరింత దుర్భరంగా ఉండేవి.

ఆ రోజుల్లో హైదరాబాదు, వరంగల్‌లో మాత్రమే కళాశాలలు ఉండేవి. కొన్ని జిల్లాలలో హైస్కూళ్ళు కూడా ఉండేవి కావు అంటే అతిశయోక్తికాదు.

సంస్థానంలో ఏకాకీయ సంపుఏర్పాటు చేసుకొనే అవకాశాలు లేవు. ఆ పరిస్థితులలో స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న భారత దేశ ప్రజలకు, జాతీయగీతంగా ఉన్న వందేమాతరం గానం పైకాం పాలకులు 1938లో నిషేధించారు. దానికి ప్రతిపదనగా విద్యార్థులు విస్తృత రూపంలో పోరాటానికిదిగారు. అనేక మంది విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని బహిష్కరించి నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేరి చదువు కొనసాగించారు. తరువాత తిరిగివచ్చి సంస్థానంలో పోరాటం సాగించారు.

తెలంగాణాలో అభ్యుదయ భావాలకల విద్యార్థులకు అప్పటికి ఒక నిర్మాణ రూపం లేకపోయినప్పటికీ ఆ పోరాటంతో ఒక ఉద్యమ రూపం ఏర్పడింది

1939 సెప్టెంబరు 1 వ తేదీన హిట్లరు పోలెండుపై దాడిచేశాడు. సెప్టెంబరు 3 వ తేదీన బ్రిటన్‌కు అల్టిమేటమ్ యిచ్చాడు. దానితో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. ఆ యుద్ధం దొంగలు దొంగలు చిక్కు పంచుకున్నట్లు సామ్రాజ్యవాదులు ప్రపంచాన్ని దోపిడీ చేసుకొనేందుకు తమ మధ్య వాటాలు కుదరక సాగించే యుద్ధం కాబట్టి ఆ యుద్ధానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాద వ్యతిరేక లక్ష్యంతో ఉద్యమం సాగించాలని దేశంలోని అతివాదక శక్తులు విద్యార్థి ఫెడరేషన్ కూడా నిర్ణయానికి వచ్చాయి.

1939 సెప్టెంబరులో కాకినాడలో జరిగిన 16 వ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ మహాసభలో ఆ విధానం ప్రకటించాడు. ఆ మహాసభకు అప్పటి జాతీయోద్యమంలో అతివాద భావాలకు ప్రతిబింబమైన సుభాష్ బోసు హాజరయ్యారు.

విశాఖ విరసకుళ పాలనలో కూడా అనాటికి అతివాద భావాలకల విద్యార్థి నాయకులు కొందరు 1940 లో కాపెడ్స్ ఆర్గనైజేషన్ స్థాపించి పనిచేయ నారంభించారు.

ప్రజా యుద్ధం

1941 జూన్ 22 వ తేదీన హిట్లరు సోవియట్ రష్యాపై దాడి ప్రారంభించటంతో అంతకు పూర్వం జరుగుతున్న సామ్రాజ్యవాద యుద్ధ పరిస్థితి మారింది. దోపిడీ వ్యవస్థను అంతంచేసి ప్రపంచంలో సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిస్తూ విముక్తి ఉద్యమానికు సర్వ సహాయాలను అందజేస్తున్న సోవియట్ రష్యాకు వ్యతిరేకంగా ఫాసిస్టుశక్తులు యుద్ధానికి దిగాయి. కాబట్టి ఆ రెండవదశ యుద్ధంలో ప్రపంచ మానవాళి సర్వ ప్రయత్నాలూ చేసి సోవియట్ రష్యాను రక్షించుకోవటం ప్రధాన కర్తవ్యం. అంటే అది ఒక ప్రజాయుద్ధ రూపం ధరించింది.

అందువల్ల 1942 జనవరిలో పాట్నాలో జరిగిన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ మహాసభలో ఆ విధానాన్ని బహిరంగంగా ప్రకటించారు.

కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి సోవియట్ రష్యాపై అభిమానం, ఫాసిజంపై వ్యతిరేకత ఉన్నప్పటికీ ఆచరణ మరో రూపం ధరించింది. జాతీయ రక్షణార్థం జాతీయ ప్రభుత్వం అనే వినాదాన్ని ముందుకు తెచ్చాడు.

ఇంగ్లండు ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సోవియట్ రష్యాతో సంధి చేసుకున్నప్పటికీ భారతదేశంలో జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మాత్రం అంగీకరించలేదు.

దానితో ఒక పైపున కాంగ్రెస్‌పార్టీ 1942 లో క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభించింది. మరియొకవైపున దేశం నుండి తప్పుకొని బయటకు వెళ్ళిన బోసు నాయకత్వాన ఐఎన్ ఆర్మీద్వారా ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా బయట నుండి కూడా విముక్తి పోరాటం ప్రారంభమయింది. తరతరాలుగా అంగ్లేయుల పాలనలో దుర్భర జీవితం అనుభవిస్తున్న భారత ప్రజానీకం ఆ పోరాటాల వైపు ఆకర్షితులయ్యారు. ప్రజా యుద్ధ విధానం సరియైనదే అయినప్పటికీ దానిని స్వాతంత్ర్య పోరాట నినాదంతో సమన్వయం చేయటంలో నాయకత్వం వివరం కావటంతో ఆ విధానం చేపట్టిన వారు ప్రజల నుండి వేరుపడి పోయారు. అప్పటి వరకు దేశంలోని విద్యార్థులందరికీ ఏకైక సంస్థగా పనిచేస్తూ వచ్చిన విద్యార్థి ఫెడరేషన్ చీలిపోయింది. విద్యార్థికాంగ్రెసు ఏర్పడింది.

ఆ కాలంలో తాము సమ్మిళిత విధానం ఎడల అంతరంగ విశ్వాసం కలిగిన అతివాద విద్యార్థి కార్యకర్తలు కృషి వలన విద్యార్థి ఫెడరేషన్ పెద్దగా నష్టపడకుండా తన కార్యకర్తలను నిలుపుకోగలిగింది.

ప్రజా యుద్ధ కాలంలో 1942 వ సం॥ లో హైదరాబాదు స్టూడెంట్స్ యూనియన్ కూడ ఏర్పడి పని చేయటం ప్రారంభించింది, ఈ సంఘాలు ఆ రోజుల్లో జాతీయ ప్రభుత్వం కోసం, కాంగ్రెసు నాయకుల విడుదల కోసం, కాంగ్రెసు లీగు ఐక్యత కోసం పని చేశాయి, 1943 లో 30 లక్షల మంది ప్రజలను బలిగొన్న బెంగాలు కరువు సహాయార్థం పెద్ద ఎత్తున కృషి చేశాయి, యుద్ధ కాలంలో కొనసాగిన బ్లాక్ మార్కెటు వ్యాపారాన్ని ప్రతిఘటిస్తూ విద్యార్థులకు కావలసిన వస్తువులను కంట్రోలు రేటుకు అందజేసేందుకు ప్రయత్నించాయి.

స్వాతంత్ర్యం అవతరణ:

1945 లో సోవియట్ రష్యా ఎర్రసేన ఫాసిస్టు జర్మనీని చిత్తుగా ఓడించింది. సోవియట్ రష్యాను అంతం చేయాలని ఫాసిస్టులు పన్నిన కుట్ర పరిణతి పోగా ప్రపంచంలో మరికొన్ని సోషలిస్టు రాజ్యాలు వెలిశాయి, సోషలిస్టు వ్యవస్థ అవిర్భావం ప్రపంచంలోనూ భారతదేశంలోనూ విముక్తి ఉద్యమాలకు పెద్ద ప్రోత్సాహ మిచ్చింది,

యుద్ధానంతర భారతదేశంలో ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా పెద్ద ప్రజా వెల్లువ విజృంభించింది. ఆ వెల్లువలో భాగంగా ఏసి, ఎస్. హెచ్, యస్, యు, లు కూడా ఆజాద్ హింద్ ఫౌజ్‌పై విచారణకు వ్యతిరేకంగాను లొంబాయి నావికుల తిరుగుబాటును సమర్థిస్తూ అందోళన సాగించాయి,

విశాఖ విరసకుళ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు విజృంభించారు, అది సాయుధ పోరాట రూపందరించింది. ఆ పోరాటంలో అన్ని స్థాయిల లోను హెచ్, ఎస్, యు, కార్యకర్తలు కీలక పాత్ర వహించడమేగాక ఆ పోరాటం విశాఖ పెట్టి దాకిరికి దోపిడీకి వ్యతిరేకంగాను, హైదరాబాదు రాష్ట్రం భారత యూనియన్‌లో కలవాలని ముక్కోటి తెలుగు ప్రజల ఐక్యరాష్ట్రం కావాలని సాగించారు.

ప్రపంచంలో సోషలిస్టు వ్యవస్థ అవిర్భావం దేశంలోని ప్రజా విప్లవాన్ని అర్థం చేసుకొన్న బ్రిటిష్ పాలకులు 1947 ఆగస్టు 15 వ తేదీన భారత దేశానికి స్వాతంత్ర్యం

(మిగతా 6 వ పేజీలో)

తమ్మారెడ్డి, శ్రీకృష్ణ, నాగిరెడ్డిలకు సన్మానం

వినుకొండ పంచాయతీ కార్యాలయంలో

వినుకొండ, సెప్టెంబరు 3

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, శాసనసభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డిలకు గత నెల 27 న వినుకొండ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సభ్యులు సన్మానం చేసి ఒక మెమోరాండం సమర్పించారు.

సర్పంచ్ శ్రీ పఠాన్ ఖాసింఖాన్ అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ హాస్పటలును 30 పడకల హాస్పిటల్‌గా మార్చేందుకు, జూనియర్ కాలేజీని అప్‌గ్రేడ్ చేయించుటకు - బాటర్ స్కీంకు కావలసిన వనరుల సేకరణకు ప్రభుత్వంతో పోరాడి సాధిస్తామని వారు మెమోరాండానికి సమాధానంగా చెప్పారు.

సన్మానితులు పంచాయతీ సభ్యులకు, ఆహ్వానితులకు సముచిత రీతిని సమాధానిస్తూ మాట్లాడారు. ఉపసర్పంచ్ శ్రీ వీరబెట్టి సీతయ్య పంచాయితీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. (వి. వి.)

కుంభకోణం వద్ద కోటి రూపాయల కాంస్య విగ్రహాల స్వాధీనం

మద్రాసు, సెప్టెంబరు 3

రోజీ రూపాయలకు పైగా ఎలువగల 18 విగ్రహాలను ఇటీవల నాలుగైదు వారిస్థితుల్లో ఒక శిథిలయం నుండి స్వాధీనం చేసుకున్నారు.

తంజావూరు జిల్లా కుంభకోణంవద్ద నల్లూరులో ఈ శిథిలయం వుంది. ఈ విగ్రహాలను గుడిలోని భూగర్భ మందిరంలో చాల సంవత్సరాలుగా భద్రంగా దాచి ఉంచారు. ఈ గదికి రాకపోకలు ఒక చోట ఇటుకలను నాలుగు అడుగుల లోతుకు తవ్వి తీశారు. కింద ఇటుకలున్న నేల కనిపించింది. దారి తెలిపిన మరో వ్యక్తి వచ్చాడు. ఇటుకల్లో మూడుపొరలుతీసేశాడు, కింద రెండు ఎర్రటి రాతి పలకలు తగిలాయి. అవి తొలగించాక కిందికి పొడుగాటి మెట్లవరుస కనిపించింది.

ఆ మెట్లు మరో భూగర్భ మందిరానికి దారితీశాయి. ఈ చిన్నగది పరిశుభ్రంగా కళకళ లాడుతూ ఉంది. ప్రాచీన కాలంలో ఈ గదిలో అపురూపమైన వస్తువులు దాచేవారట. ఈరహస్యాన్ని విశ్వాసపాత్రులైన వారికే చెప్పి ఉంచేవారట.

మొదటి మందిరంలో ఒక వక్కకు చిన్నగది వుంది. అందులోనే విగ్రహాలు దొరకాయి, అన్నిటిని అక్కడినుండి తొలగించి మరో భద్రమైనదోటికి ఎంపారు.

కడలూరు, సెప్టెంబరు 3

దొంగ సొదువు రూపం పేనుకొని విడ్డలు లేనివారికి విడ్డలవుతే వద్దతి చెప్తానంటూ ఒక నిపుణుడు కుటుంబాన్ని మోసగించి రు. 4 వేల రూపాయల నగలను తస్కరించిన లోకనాథన్‌ను అయిదేళ్ళకఠినశిక్ష విధించారు.

జాతీయ మహిళా సమాఖ్య మహాసభల జయప్రదానికై కృషి

నిర్మాణం, భవిష్యత్ కార్యక్రమంపై ప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యవర్గం నిర్ణయాలు

హైదరాబాద్, సెప్టెంబరు 3

నొక్కి చెప్పింది.

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశం గత నెల 22, 23 తేదీలో హైదరాబాదులో సమాఖ్యఅధ్యక్షురాలు శ్రీమతి బ్రిజ్ రాజీగౌడ్ అధ్యక్షతన జరిగింది. గత కార్యవర్గ నుంచి జరిగిన కార్యక్రమాన్ని సమీక్షిస్తూ కార్యదర్శి వివేదిక విచ్చారు. ఆయా జిల్లాల రిపోర్టులు ఇవ్వబడ్డాయి.

సమాఖ్య నిర్మాణానికి వరంగల్ జిల్లా జాలూకా, పట్టణ, మహానగరాలను జరిపి కమిటీలను ఏర్పరచాలని, ఈ కమిటీలు, ముఖ్యంగా జాలూకా పెంబర్లు చురుకుగా పనిచేసేలా కదలి గ్రామాలలో సంఘాలను కదిలించాలని నిర్ణయించాడు.

సెప్టెంబరు ఆఖరులోగా సభ్యత్వాన్ని పెంచి, పూర్తిచేయటం జరగాలని కార్యకర్తలకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

మహిళా సమాఖ్య విడుదల చేసిన సాహిత్యం అమ్మకం ఇంకా విరివిగా సాగించాలని, మధ్య తరగతి, పేదాని, తదితరవర్గాలలోకి వెళ్ళేందుకు కార్యకర్తలు బాధ్యతతో పని చేయాలని విజ్ఞప్తి చేసింది.

అక్టోబరు 8 నుంచి 11 వరకు జలంధర్ (పంజాబు)లో జరుగనున్న భారత జాతీయ మహిళా సమాఖ్య తొమ్మదవ మహాసభలు జయప్రదం చేయుటకై ఆ మహాసభ లక్ష్యాలను కరవత్రాల సంకలం, గ్రూపు, మీటింగులు, సభలు, సదస్సుల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని నిర్ణయించారు

మహాసభకు రాష్ట్రం నలుమూలల నుంచి, అన్ని వర్గాల నుంచి 800-10 సభ్యత్వానికి ప్రతినిధ్యం వహిస్తూ 320 ప్రతినిధులు వెళ్ళవలసి వున్నందున ఈ ప్రతినిధుల సమీకరణకై వివిధ స్థాయిలలో మహిళా నాయకులంతా తీవ్రంగా కృషి చేయవలసిన అవసరాన్ని కార్యవర్గం చెప్పారు.

శ్రీ వావిలాల ప్రసంగాన్ని కొనసాగిస్తూ తెలుగును అధికార భాషగా చేయడం, రాష్ట్రీకరణం ధ్యేయ సంప్రదేశానికి కృషి జరపడం ఇందుకు నిదర్శనమని అన్నారు.

సభలో శ్రీ ఎ కె మూర్తి, శ్రీ ఆర్. కాళిదాసు, ప్రభృతులు కూడా ప్రసంగించారు.

శ్రీ ఎ. కుమారస్వామి స్వాగతం పలికారు.

శిరస్త్రాణాలు ధరించి మోటార్‌వాహనాలు నడపాలి

రాజ్యసభలో బిల్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

మోటార్ సైకిళ్ళపై ప్రయాణించే వారు విధిగా శిరస్త్రాణాలు ధరించాలని సూచిస్తూ విన్న రాజ్యసభలో కేంద్ర రవాణా శాఖ మంత్రి శ్రీ జి.ఎస్. థిల్లాన్ బిల్లు ప్రవేశపెట్టారు.

1976 మోటార్ వాహనాల (సవరణ) బిల్లు, టర్బన్లు ధరించే సిక్కులకు ఈ బిల్లు వర్తించదు.

మోటార్ సైకిళ్ళపై ప్రయాణించే ఉపవుడు జరిగే ప్రమాదాల్లో మృతులు నంభవించకుండా గాయాలు కొంగించేందుకు మాత్రమే ఉద్దేశించబడింది.

ఈ బిల్లువలన మోటార్ సైకిళ్ళవేగాన్ని కూడా అదుపుచేసేందుకు వీలుకల్పిస్తుంది.

మోటార్ సైకిళ్ళపైన, వాహనాలు నడిపేవప్పుడు మద్యం సేవించడం, మత్తు మందు తీసుకొని వుండి ప్రమాదాలు జరిగితే వారిపై కఠిన శిక్షలు గైకొనేందుకు కూడా ఈ బిల్లు వీలు కల్పిస్తుంది.

రాజమండ్రిలో ఆటోనగర్ నిర్మాణం అవశ్యకత

పట్టణ ఇంజనీరింగ్ టెక్నీషియన్ల సమావేశం విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 3

లారీలు తదితర వాహనాలను రోడ్ల ప్రక్క నిలిపి మరమ్మత్తులు చేయించుకోవడంవల్ల పోలీసులూ చేసే ఎదురయ్యే యిబ్బందుల దృష్ట్యా రాజమండ్రి పట్టణంలో ఒక ఆటోనగర్ నిర్మాణం ఎంతైనా అవసరం వుందని, అందుకు ప్రభుత్వం సహకరించాలని, మొన్న గౌతమీ గ్రంథాలయంలో శ్రీ మామిడి అప్పిరాజు అధ్యక్షతను జరిగిన ఆటో మోటార్, ఇంజనీరింగ్ టెక్నీషియన్ల సమావేశంలో తీర్మానించారు.

ఈ సందర్భంగా ఏర్పడిన ఆటో మోటార్ అండ్ ఇంజనీరింగ్ టెక్నీషియన్ల అసోసియేషన్‌కి ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ అగ్గాల నంజీరి, ఉపాధ్యక్షులు శ్రీ నూకల వందరావు. కార్యదర్శి శ్రీ అగ్గాల అప్పారావు, సహాయ కార్యదర్శి శ్రీ ఎం. రాజారావు, కోశాధికారి శ్రీ గొర్రెల శ్రీరామమూర్తి, కమిటీ సభ్యులు శ్రీయుతులు పుత్సా రంగారావు, మామిడి వెంకటేశ్వరరావు జక్కా మాదయ్య, రావిపాటి చక్రవర్తి తోలేటి వెంకట్రావు, దీప్తి మహంతి, మురళీ కృష్ణ, ఎస్. లక్ష్మణరావు- అబ్దుల్ హఫీజ్, అనంతుల సింహాచలం, టి. సూర్యప్రకాశరావు, కీలం సత్తిరాజు, కాకా రామకృష్ణ,.

వాలీబాల్ పోటీలు

విజయవాడ, సెప్టెంబరు 3

ద్వితీయ ఆంధ్ర అండర్ జిల్లా వాలీబాల్ ఛాంపియన్ షిప్ తెనాలి జాలూకా మూలపాడులో సెప్టెంబరు 17, 18, 19 తేదీలలో జరుగనున్నట్లు ఆంధ్ర వాలీబాల్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి, శ్రీ సి. సుబ్బారావు ఒక ప్రకటనలో తెల్పారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల సర్వీసు పరిస్థితులపై విజ్ఞప్తి

మహాశయా,

పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న రెవిన్యూ విభాగానికి వారి శాఖకే తిరిగి వచ్చింది శేషాద్రిగారు ప్రకటించడం హర్షణీయం.

పంచాయితీరాజ్ చట్టం ప్రకారం పంచాయితీలలో పనిచేసే గుమాస్తాలకు రెండవ గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ అధికారులుగా ప్రమోషన్లు యివ్వవలసి వుంది. 2 వ గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ అధికారులు 1 వ గ్రేడు ఎగ్జిక్యూటివ్ అధికారులుగా ప్రమోషన్లు యివ్వవలసివుంది.

కాని ప్రభుత్వ ఉద్యోగులను ఎగ్జిక్యూటివ్ అధికారులుగా కొనసాగించినందున చాలా మంది పంచాయితీ గుమాస్తాలు, 2వ గ్రేడు ఎగ్జిక్యూటివు అధికారుల ప్రమోషన్ల అవకాశాలు కోల్పోయారు. పంచాయితీలకు ఎక్కువ వ్యయంకూడా జరుగుచున్నది.

కనుక గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న ప్రభుత్వోద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి ఎబ్జార్బ్ చేసే ఉత్తర్వులు జారీ చేసి పంచాయితీరాజ్ వుద్యోగులకు న్యాయం చేయవలసిందని కోరుతున్నాను.

బి. తులసిరావు,
కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీ మినిస్టీరియల్ అసోసియేషన్, అమ్మంతిల్లా

కొత్తపేట జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థుల డిటెన్షన్

మహాశయా :

కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు తక్కువ మార్కులు వచ్చాయని డిటెన్షన్ చేయటం జరిగింది.

తిరిగి పరీక్షలు నిర్వహించాల్సిందిగా విద్యార్థులు ప్రిన్సిపాల్‌గారికి విన్నవించుకున్నారు డిటెన్షన్ చేశారు.

రాజోలు, యానకర ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అలాంటివారికి తిరిగి పరీక్షలు నిర్వహించి రెండవసంవత్సరంలో చేర్చుకోవటం జరిగిన దృష్ట్యా యీ కాలేజీలో డిటెన్షన్ చేయబడిన 20 మందికి తిరిగి పరీక్షలు నిర్వహించి, రెండవ సంవత్సరం లోనికి ప్రమోట్ చేయించాలని కోరుతూ డి.వి. బి. గారికి విజ్ఞాన పత్రంకూడా పంపించాం. విద్యామంత్రికి, శాసనసభ్య ప్రతిపక్ష నాయకులకు, కళాశాల ప్రిన్సిపాల్‌కు కూడా విజ్ఞాపన పత్రం కాపీ పంపించాం.

కనుక, విద్యాశాఖ అధికారులు యీ విజ్ఞప్తిని మన్నించి విద్యార్థులకు తోడ్పడాలింగా కోరుతున్నాను.

ఇట్లు
కిర్ల త్రిమూర్తిరావు
కన్వీనరు
యూ॥ గో॥ జిల్లా విద్యార్థి ఫెడరేషన్
రాజమండ్రి.

హరిజనులకు అప్పులు

మహాశయా :

బూర్గంపాడు తాలూకాలోని వెనుకబడిన కులాలవారికి, చిన్న చేతి వృత్తుల వారికి, బలహీన వర్గాలకు గొర్రెలను, పడ్లబండ్లను, షెడ్యూల్ కులాల కార్పొరేషన్ అప్పులు మంజూరు చేయలేదు.

అనేక ప్రాంతాల్లో బ్యాంకులు రుణాలు యిస్తున్నా యిక్కడి యీ దుస్థితికి కారణం తెలియదు. కనుక ఇరవై అంశాల కార్యక్రమానికి అనుగుణంగా వెంటనే యిక్కడి యీ లోపం చేపట్టాలని కోరుతున్నాను.

ఇట్లు,
మండడపు మడు,
అమ్మంతిల్లా కమ్యూనిస్టు పనికి పట్నుడు,
బూర్గంపాడు.

రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం సంయుక్త పరిశ్రమల ఏర్పాటు

మండుల పరిశ్రమలలో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

మండుల పరిశ్రమలో పెట్టుబడుల కార్యక్రమంలో భాగంగా మండుల ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి

భూస్వాములకు, అనర్హులకు అనాధీన బంజర్లకు అక్రమ పట్టాలు

వెంగముక్కలపాలెం గ్రామ పేదల విజ్ఞప్తిపై పరిశీలనకు ఒంగోలు తాలూకా తహశీల్దారు హామీ

ఒంగోలు, సెప్టెంబరు 2

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకా వెంగముక్కలపాలెం గ్రామంలో సాగుకు లాయకీ అయిన అనాధీన బంజరుకు భూస్వాములకు, అనర్హులకు పట్టాలిచ్చిన విషయాన్ని ఆ గ్రామపేదలు వ్యవసాయ కార్మికసంఘం నాయకత్వాన తాలూకా తహశీల్దారుకు మెమోరాండం ఇచ్చారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మిడవల వెంకటసుబ్బయ్య వివరాలన్నీ చెప్పి, వెంటనే అక్రమ పట్టాలన్నీ రద్దుచేసి, ఆ భూములు సాగు చేస్తున్న పేదలకు భూమి స్వాధీనపరచి పట్టాలివ్వాలని కోరారు. మిగిలిన పోరంబోకు భూములు అమకూడా వంచి పట్టాలివ్వాలని, వారికి రక్షణ కల్పించాలనికూడా విజ్ఞప్తి చేశారు.

తహశీల్దారు శ్రీ కాళిదాసు అంతా పూర్వదానంగా ఎవి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సుమారు 62 ఎకరాల 10 సెంట్ల యీ సాగుకు లాయకీ అయిన భూమిలో కొంత మంది హరిజనులు, ఇతర పేదలు కొంత అనాధీన భూములను, పోరంబోకులను 20 సంవత్సరాలుగా సాగుచేసుకొని అనుభవిస్తున్నారని, వారు పట్టాలకై 6, 7 సంవత్సరాలుగా సాగు చేసుకొని అనుభవిస్తున్నారని, కానీ 15 మంది 30 ఎకరాలకుపైగా కలిగిన 15 మందికి 34 ఎకరాలకు మంది వంద ఎండే అనాధీన భూమికి పర్మినెంటు పట్టా లిచ్చారని తెలిపారు.

ఒకే కుటుంబానికి చెందిన శ్రీ యరపల వెంకారెడ్డి ఆయన భార్య పుష్పావతి, కుమార్తెలు అనసూయమ్మ, వెంకాయమ్మ, అల్లుడు పెద్దిరెడ్డి వెంకారెడ్డికు 11 ఎకరాల 22 సెంట్లకు పట్టా లిచ్చారని, వీరికి 90 ఎకరాల స్వంత భూము లున్నాయని, అలాగే చాలామందికి భర్త లున్నా, భార్యల పేర పట్టా లిచ్చారని తెలిపారు.

ఈ రాయవారంలో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ దారా అయన్న, శ్రీ ఎద్దు సుబ్బారావు కూడా పాల్గొన్నారు.

2 రోజుల్లో 350 వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం

సోమవరప్పాడు గ్రామంలో

కావలి, సెప్టెంబరు 2

కావలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి పి. వి. సుబ్బారావు నాయకత్వాన సోమ, మంగళ వారాలు. సర్వశ్రీ రంగుల్లా, పెనుమల్లి వెంకటేశ్వర్లు, పానేటి బుడ్డయ్య, కొళ్ళగాని పెదవెంకయ్య, పసుపులేటి వెంకటస్వామి, వర్ల పాటి మాలకొండయ్య, దళంగా జనవరేరి గత నెల 25 26 తేదీలలో ఇరిట్లు తిరిగి 350 వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్చించారు.

గ్రామంలో వ్యవసాయ కార్మిక వేతనాలు చాలా తక్కువగా యిస్తున్నారని, వెంటనే అదికారులు జోక్యం చేసుకొని కనీస వేతనాలు ఇప్పించవలసిందిగా అర్జీలు సంపారు.

వర్తమాన దేశాల ప్రయోజనాల రక్షణకు చర్యలు

శ్రీ రే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

అంతర్జాతీయ న్యాయం అనేది కేవలం యూరోపియన్ దేశాలకు సంబంధించిన న్యాయం అన్న భావన తొలగిపోయిందని ప్రస్తుతం అంతర్జాతీయ న్యాయం వర్తమాన దేశాలకూడా వర్తిస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే అన్నారు.

మాడ్రిడ్‌లో అంతర్జాతీయ న్యాయ సంఘం 57 వ ద్వైవార్షిక మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

అంతర్జాతీయ సంఘం 104 సంవత్సరాల తరువాత ద్వైవార్షిక మహాసభకు అధ్యక్షత వహించిన మొదటి భారతీయుడు శ్రీ రే.

వర్తమాన దేశాల హక్కులను పరిరక్షించేందుకు సరయిన సూత్రాలను రూపొందించి మానవాళికి లాభం కలిగించే విధంగా అణుశక్తి నియంత్రణ నివ్వాలని శ్రీ రే విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ రంగానికి రు. 200 కోట్ల రుణాలు

కర్నాటక ప్రభుత్వ నిర్ణయం

బాగ్పాల్, సెప్టెంబరు 3

ఈ సంవత్సరం వ్యవసాయ రంగానికి మొత్తం రు. 200 కోట్ల మేరకు రుణాలను అందజేయాలని కర్నాటక ప్రభుత్వం నిర్ణయించిందని, సహకార సంఘాల ద్వారా ఈ రుణాలను అందించడం జరుగుతుందని రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ కె. హెచ్. రంగనాథ్ యిక్కడ తెలియజేశారు.

సహకార చట్టాన్ని పటిష్టపరచడం చేసి దాని పరిధిని విస్తరించవలసియుంటుందని, రాష్ట్రంలో సహకార సంఘాలలో ప్రస్తుతమున్న సభ్యత్వం 18 లక్షలను 22 లక్షలకు పెంచవలసియుంటుందని ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ ఆయన తెలిపారు.

సహకార సంఘాలను విలీనం చేసే సమయంలో తాటి నుస్థిర కనీసవ్యాపారంలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలో ప్రస్తుతమున్న 8700 సహకార సంఘాలను 5000 సంఘాలుగా విలీనం చేయడం జరుగుతుందని చెప్పారు.

విలీనీకరణ పథకం క్రింద ఒకసొసైటీ కనీస వ్యాపారం లక్ష రూపాయల నుండి రు. 2 లక్షలుగా నిర్ణయించబడిందన్నారు.

ఉచితంగా పంపిణీ పాఠ్యపుస్తకాల పంపిణీలో లోపాలు

శ్రీ మహేంద్రనాథ్ వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 3

పాఠశాలలలో చదువుకొంటున్న హరిజన విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం లేదని వెల్లడైనట్లు మార్కెటింగ్, హరిజనసంక్షేమ శాఖామంత్రి శ్రీ ఏ. మహేంద్రనాథ్ తెలియజేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకాలోని ఎల్లికల్ గ్రామ పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఈ విషయం వెల్లడైందని మంత్రి చెప్పారు.

20 అంశాల అర్థిక పథకం అమలు విధానంపై ఈ గ్రామంలో శ్రీ మహేంద్రనాథ్ విస్తృత చర్చలు జరిపారు.

వ్యవసాయ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలపై మంత్రి తీవ్రఅసంతృప్తి వెలిబుచ్చారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనపట్టాన్ని అమలుపరచడానికై ప్రభుత్వ యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని తెలియజేశారు.

తిమ్మాపానపల్లి, జనగామరెడ్డిపల్లి ఎల్లికల్ గ్రామాల బలహీనవర్గాల గృహ నిర్మాణానికై గత రెండు సంవత్సరాలుగా పెండింగులోవున్న సమస్యలను పరిష్కరించి వెంటనే పట్టాలు పంపిణీ చేయాల్సిందిగా తత్సంబంధమైన అధికారులను మంత్రి ఆదేశించారు.

అతివృష్టివల్ల పంటలకు నష్టం

బూర్గంపహాడ్ తాలూకాలో

బూర్గంపహాడ్, సెప్టెంబరు 3

బూర్గంపహాడ్‌లోని పలు గ్రామాలలో అధిక వర్షాలవల్ల పెసర, నువ్వు, వేరుశనగ, వరి వగైరా పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

పంటల నష్టంపట రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నది. ముఖ్యంగా బంజర, సోంపల్లి, అంజనాపురం, ఎసరగడ్డి, లక్ష్మీపురం, ముసల మడుగు వగైరా గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. (పి. వి)

హైద్రాబాద్ నిమ్నజాతుల సేవా సంఘం ఎన్నికలు

హైదరాబాద్, సెప్టెంబరు 1

హైద్రాబాద్ నిమ్నజాతుల సేవా సంఘం కార్యవర్గం యిటీవల సంఘ అధ్యక్షులు శ్రీ కె. తండ్రయ్య అధ్యక్షతన జరిగింది.

నగర శాఖకు నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.

అధ్యక్షులుగా శ్రీ డి. రాజయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీమతి కె. యల్లమ్మ, శ్రీ జి. కోటారాం, కార్యదర్శులుగా శ్రీ కె. నర్సింగరావు, శ్రీ జి. మూడగిరి కోశాధికారిగా శ్రీ యస్. మహేశ్వర్ కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్రీ సి. హెచ్. శ్రీములు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక చేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ డి. విజయకుమార్ వందన సమర్పణ చేశారు.

బచ్చన్నపేటలో కార్యకర్తల సమావేశం

బచ్చన్నపేట, సెప్టెంబరు 1

వరంగల్‌జిల్లా జనగామ తాలూకా బచ్చన్నపేటలో రైతుసంఘ కార్యకర్తల సమావేశం శ్రీ జిల్లెల్ల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది

సమావేశంలో జిల్లా, తాలూకా, రైతు నాయకులు శ్రీ మోహన్ రెడ్డి, వన్నారెడ్డి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

బచ్చన్నపేట, ఇటుకొలపల్లి కొన్నె గంగాపురం, రామచంద్రగూడెంలో రైతు సంఘ 40 వ వారికోత్సవాలను జరపాలని నిర్ణయించారు. రైతులకు వత్రికకు 40 బస్తాలు చొప్పునవలని నిర్ణయించడగాను అన్నట్టు కన్నుడు పది బస్తాలను చేర్చిందాడు.

బొమ్మనదేవుపల్లి వ్యవసాయ కార్మికుల విజయం

బొమ్మనదేవుపల్లి, సెప్టెంబరు 1

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ తాలూకా బొమ్మనదేవుపల్లిలో ఎకరం చొప్పున చెరకు నాటుకోవడం 158 రూపాయలు యివ్వాలని స్థానిక వ్యవసాయ కార్మికులు డిమాండు చేశారు.

గతంలో ఎకరం చెరకు వొంచి నాటుటకు రు. 60 లేదా 100 రూపాయలు యిచ్చేవారు, దానివలన అసంతృప్తి వ్యక్తం చేశారు, తదుపరి రైతులు ఎకరానికి 150 రూపాయలు యివ్వటానికి అంగీకరించారు.

ఆర్థికకార్యక్రమంఅమలుకు సమైక్య కృషి అవశ్యకత

కందుకూరుతాలూకా అమలు మహాసభలో శాసనసభ్యులు దివి శంకరయ్య, యం. ఆదినారాయణరెడ్డిల ఉద్ఘాటన

కందుకూరు, సెప్టెంబరు 2

నిబంధనలను విస్మరించి ఆర్థిక కార్యక్రమం అమలుకు పేదలంతా సమైక్యంగా కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ దివి శంకరయ్య, కందుకూరు శాసనసభ్యులు శ్రీ యం. ఆదినారాయణరెడ్డిలు పిలుపునిచ్చారు.

ప్రకాశంజిల్లా, కందుకూరు తాలూకా "20 అంశాల కార్యక్రమం అమలు మహాసభలో మాట్లాడుతూ వారు పై విధంగా అన్నారు.

250 మంది హాజరైన ఈ మహాసభకు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ భద్దిరెడ్డి కొండయ్య అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమం అమలు పకడ్బందీగా సాగుతున్నదని ప్రజల చొరవ పెరగాలని శ్రీ శంకరయ్య పేర్కొన్నారు.

కందుకూరు నుండివీటివరకాన్ని అమలు జరిపించుకునేందుకు ప్రజలంతా ఐక్యంగా కృషి చేయాలని శ్రీ ఆదినారాయణ రెడ్డి అన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదవల్లి శ్రీరాములు అభివృద్ధి పథకాల ఎత్తుగడలను వివరిస్తూ, నిత్యావసర వస్తువుల లోటుబాట్లపారాన్ని తాలీయం చేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు.

తాలూకాలో బంజరు భూముల సంపాదనలను, మిగులు భూముల పరిశీలనలను, ఇళ్ళ స్థలాల పంపిణీలను జరుగుతున్న తీరును తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నవుడారెడ్డి వివరించారు. డాక్టర్ కోటారెడ్డి, డాక్టర్ సుల్తాన్ మొహిద్దీన్ కూడా మాట్లాడారు.

ప్రజా కమిటీల అవశ్యకత

తాలూకా పాయిలో అన్ని ప్రజాసంఘాలతోను ప్రజాకోణ కక్షులతోను కమిటీలను ఏర్పరచి, వాటికి బట్టబద్ధ అధికారాలను కలిగించాలని జిల్లా కాంగ్రెసు కార్యదర్శి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

అమలు కమిటీ

అధ్యక్షులుగా శ్రీ భద్దిరెడ్డి కొండయ్య కార్యదర్శిగా శ్రీ కె. నవుడారెడ్డి, శ్రీయుతులు కోటారెడ్డి, సుల్తాన్ మొహిద్దీన్, దివి శంకరయ్య, యం. ఆదినారాయణరెడ్డి, కె. రాములు, గంధ్రకోట రామ్మూర్తి, మిట్టపల్లి రాధాకృష్ణయ్య, రావులు, యస్. రామిరెడ్డి, కందుల రాధాకృష్ణయ్య, అర్. పేరిరెడ్డిలతో అమలు కమిటీ ఎన్నుకోబడింది.

శ్రీ వి. రామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

అనంతరం అమలు కమిటీ కందుకూరు ఆర్ డి వోను, తహశీల్దారును కలుసుకొని బంజర్లు, ఇళ్ళస్థలాల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరింది. ఈ విషయంలో తమకు సాధ్యమైనంత కృషి చేస్తామని వారు కమిటీకి హామీ యిచ్చారు.

కమలాపురంలో

గత నెల 29న కమలాపురం తాలూకా 20 అంశాల కార్యక్రమం అమలు సదస్సు కమలాపురంలో జరిగింది. సర్పంచ్ శ్రీ జి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. తాలూకా సలుమానుండి వచ్చిన పేద రైతులు, వ్యవసాయ కార్మికులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన జరిగిన ఈ సదస్సులో జిల్లా చేశారు.

తెలుగులో అధికార కార్యకలాపాల నిర్వహణ

కర్నూలుజిల్లాలో నవంబరు 1 నుండి

కర్నూలు, సెప్టెంబరు 3

కర్నూలుజిల్లా అంతటా గ్రామం స్థాయి నుండి పై వరకూ పరిపాలనా వ్యవహారాలన్నింటిలో తెలుగును వచ్చే ఆంధ్రప్రదేశ్ ఆవతరణ దినోత్సవం నాటి నుండి నిర్బంధంగా అమలు జరుగుతుందని కలెక్టరు శ్రీ పి. నాగేశ్వరరావు చెప్పారు.

తద్భిన్నమైన యిబ్బందులున్న సందర్భాలలో మినహా ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే నిర్వహించాలని అన్ని అధికారులకు ఆదేశాలు పంపామని ఆయన పత్రికలవారికి చెప్పారు.

తగినన్ని తెలుగు టైప్ రైటర్లు, అవసరమైన సౌకర్యాలు లేనప్పటికీ గరిష్ఠస్థాయిలో సౌకర్యమైనంత మేరకు ప్రస్తుతం వున్న సౌకర్యాలను వినియోగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఆర్థికకార్యక్రమంఅమలుతో గ్రామీణ నిరుద్యోగ సమస్య పరిష్కారం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

గ్రామీణ నిరుద్యోగ సమస్యను నూతన ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపడం ద్వారా పరిష్కరించాలన్న అభిప్రాయాన్ని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ వ్యక్తంచేశారు.

ఫ్రీ, పేరే యూనియన్ అంతర్జాతీయ సమాజ్య సభ్యుల బృందం నిన్న ఆమె నివాసంవద్దకలుసుకొన్నప్పుడు వారితో మాట్లాడుతూ ప్రసంగిస్తూ సమాజంలోని కొన్ని వర్గాలకు ఎక్కువ వుద్యోగాలు కల్పించడమంటే యితరవర్గాలకు నిరుద్యోగం కొనసాగించడమని అర్థంకాలేదని శ్రీమతిగాంధీ అన్నారు.

ప్రస్తుత వ్యవస్థలో నూతన ఆర్థిక కార్యక్రమం మార్పులను తెస్తుందని దీని అమలు జరపడం ద్వారా తమ కోపం తాము చెప్పుకోలేనివారి సమస్యలను పరిష్కరించాలని ఆమె చెప్పారు.

మనం ఏమి చేశామని చూడడంతోపాటు దానిని ఎలా చేశామన్నదికూడా ముఖ్యమని ఆమె చెప్పారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వాములుకావాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో గృహ నిర్మాణాలు అక్కడి పరిస్థితులు ప్రాతిపదికగా జరగాలని ఆమె చెప్పారు.

శ్రీపురిపండా రచనల విశిష్టత

హైద్రాబాద్ సభలో పలువురి ప్రశంస

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, సెప్టెంబర్ 2

కళాప్రపూర్ణ శ్రీపురిపండా అప్పలస్వామి సాహిత్యం రీతిలో, వస్తువులో అద్భుతమైన అభ్యుదయాన్ని మేళవించిన ప్రత్యేకత ప్రత్యేక సాహితీధారుల్లో ప్రారంభకుల్లో ఒకరని నిన్న సాయంత్రం జరిగిన సాహిత్య సభలో పలువురు ప్రముఖులు ప్రశంసించారు.

విదేశాంధ్ర ప్రచురణల (లండన్) ఆధ్వర్యాన ప్రచురించిన శ్రీ అప్పలస్వామి గేయ కావ్యం, 'పులిపంజా' ఆవిష్కరణ సభ సంగీత నాటక అకాడెమీ హాల్లో జరిగింది. రాష్ట్ర విద్యాశాఖామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తక ప్రచురణలో తోడ్పడిన ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ అర్థ శతాబ్దిగా రచనలు చేస్తున్నప్పటికీ ఇంతవరకు తాను సొంత పుస్తకాలను వెలువరించడానికి ఆయన ప్రయత్నించ లేదని తెల్పారు.

శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రసంగిస్తూ ఆర్థిక సామాజిక స్పృహతో రచనలు సాగించిన "అనాటి" కవి అని శ్రీపురిపండాని ప్రశంసించారు.

శ్రీ రాయప్రోలు సుబ్బారావు తమ శుభాశీస్సులు పలికారు.

విద్యామంత్రి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ దేశంలోనే, ప్రపంచంలోనూ అతిప్రాచీన తెలుగు పుస్తకాలు నవ్వింటివి పేరొందడం అవసరమని అన్నారు.

శ్రీ నార్ల తమ ప్రసంగంలో "తెలుగు చరిత్ర-సంస్కృతి"కి సంబంధించిన 16,17 18 19 శతాబ్దాలలోగల అపారాలన్నింటిని ఒక పీఠికగా ప్రచురించాలని విదేశాంధ్ర ప్రచురణల సంస్థకు సూచించారు.

అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ బాలాంత్ర ప్రసంగిస్తూ రాష్ట్రంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ తెలుగు సంస్థ, యితర సంస్థలు సమన్వయంగా కార్యక్రమం ఏర్పరచుకొని, తెలుగు సంస్కృతి భాషా వికాసానికి నిర్దిష్టంగా కృషి చేయాలన్నారు.

డా॥ అడపా రామకృష్ణారావు "పులిసంజా"లోని కవిత విశిష్టతను వివరించారు ప్రచురణకర్త శ్రీ గూడూరి కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

విదేశాంధ్ర ప్రచురణల సంస్థ తరపున పెట్టిన బహుమతుల కార్యక్రమాన్ని ఏర్పరచారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 2

గోదావరి బ్యారేజ్ సమస్యపై సమావేశం

విజయవాడ, సెప్టెంబరు 3

గోదావరి బ్యారేజ్ సమస్యపై సెప్టెంబరు 13, 14, 15 తేదీలలో రాజమండ్రిలో ఉన్నతస్థాయి సమావేశం జరగనున్నట్లు రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ వావిలాల రెడ్డి, కృష్ణమూర్తినాయుడు నేతృత్వాన ప్రకటించారు.

మంత్రి శ్రీవావిలాల రెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. ఎల్. రావు చీఫ్ ఇంజనీర్ శ్రీ మురే, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు యీ సమావేశానికి హాజరవుతారు.

ఉదయగిరిడిప్యూటీ తహసీల్దార్ అరెస్టు

హైద్రాబాదు, సెప్టెంబరు 3

ప్రేయసు వదార్థాలైన సెన్సుకు విక్రయాలు చేసేందుకు రు. 200 లంచం తీసుకుంటూ డగా నెల్లూరుజిల్లా ఉదయగిరి డిప్యూటీ తహసీల్దారును పట్టివేయడం జరిగింది. ఆయనను అరెస్టుచేసి జైలుపై విడుదల చేశారు.

కలంతో, కదలికతో కష్టజీవుల్ని కదిలించిన 'యువ కమ్యూనిస్టు'

హైదరాబాద్‌లో విజయలక్ష్మి ద్వితీయ వర్ధంతి సభలో శ్రీయల్లమందారెడ్డి, ఏటుకూరిప్రసాద్ ప్రభృతుల జోహార్లు

హైదరాబాద్, సెప్టెంబరు 1

యువజనోద్యమంలోనే కాకుండా కష్టజీవుల ఉద్యమాల్లో పాలుపంచుకొని వారి హృదయాల్లో స్థానం పొందగలిగిన యువ కమ్యూనిస్టు కామ్రేడ్ విజయ, అని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యల్లమందారెడ్డి ఆమె ద్వితీయ వర్ధంతి సందర్భంగా యిక్కడ మఖ్దూం భవన్‌లో జరిగిన స్మారక సభలో విజయకు విప్లవ జోహార్లర్పించారు.

రాష్ట్రంలో వర్షాభావంవల్ల కరువొచ్చి నపుడు కృష్ణాజిల్లాలో యువ మహిళా దళాన్నొకటి ఏర్పాటుచేసి ప్రచారకార్యక్రమాన్ని చేపట్టి వ్యవసాయ కార్మికుల కష్టాల్లో పాలు పంచుకొని వారి జీవితాల్లో కాంతిని చెందించామని అన్నారు.

హైదరాబాదు విద్యార్థి - యువజన సమాజ్యలు ఏర్పాటు చేసిన యీ సభకు నగర యువ మహిళా విభాగం నాయకురాలు కుమారి అరుణా రాంభట్ల అధ్యక్షత వహించారు.

"కామ్రేడ్ విజయ తనకున్నంతలో మెరిసి మాయమై పోయిందని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి శ్రీ ఏటుకూరి ప్రసాద్ అన్నారు.

తనకోసం కన్నీటిబొట్లు రాల్చే విధంగా తన కలంతో, కదలికతో కష్టజీవుల హృదయాల్ని విజయ కదిలించి వేసిందని అన్నారు.

కేవలం యువమహిళా నాయకురాలుగా ఉద్యమం కాలిగానే పరిమితం కాలేదు. ఒక వ్యక్తిగా, మానవతావాదిగా, అదర్శ కమ్యూనిస్టుగా అత్యధికుల హృదయాలలో చోటుచేసుకుంది విజయ అన్నారు.

యువజన సంపాదకులు శ్రీ నర్సింగ్, రాష్ట్ర యువజన సమాజ్య తరపున ఆమెకు జోహార్లు అర్పించారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ రాంనర్సింహారావు ప్రసంగిస్తూ విజయ ఆశయాల సాధనలో మనం సాగిపోవడమే ఆమెకు అర్పించిన గలిగిన నివాళియని శ్రద్ధాంజలి అన్నారు.

అఖిలభారత యువ మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి వి. విజయలక్ష్మి, రాష్ట్ర యువ మహిళా నాయకురాలు. శ్రీమతి డి. ప్రేంపావని మాట్లాడుతూ విజయ మనల్ని విడిపోవడం యువ మహిళా ఉద్యమానికొక తీరని లోటు అనీ, అయినా యువ మహిళా ఉద్యమాన్ని పటిష్టపరుస్తూ నిర్మించి ఈ ఉద్యమాన్ని ప్రభంజనంలా ముందుకు తీసుకువెళ్ళడమే విజయ ఆశయం అని, ఆ ఆశయం కోసమే ప్రతి ఒక్కరూ నడుం బిగించి ముందుకు రావాల్సిందిగా కోరారు.

హైదరాబాద్ యువజన సమాజ్య కార్యదర్శి శ్రీ యస్. వెంకటేశ్ మాట్లాడుతూ అతి కొద్ది కాలమైనప్పటికీ నగర యువజనోద్యమానికి కామ్రేడ్ విజయ యిచ్చిన తోడ్పాటును ఏనాటికీ మరువ లేమంటూ నగరయువజన సమాజ్య తరపున జోహార్లర్పించారు.

విజయలక్ష్మి రాసిన పాటల్ని ప్రజానాట్య మండలి కళాకారులు శ్రీ రామకుంద్రారెడ్డి శ్రీమతి సౌభాగ్యలు వినిపించారు.

కొటూరు సహకార పరపతిసంఘం పాలకవర్గం

కొటూరు, సెప్టెంబర్ 3

కొటూరు శ్రీ గాంధీ మహాత్మ సకలార్థ సహకార పరపతిసంఘం పాలకవర్గం సభ్యులుగా త్రియుతులు అళ్ళ మల్లికార్జునరావు, పేమూరి రామమోహనరావు కడియాల భూషణం. కటారి అనాధం. బోయిన కోటేశ్వరరావు, వణుకూరి రామబ్రహ్మంల నియమిస్తూ నూజివీడు, సహకార సంఘం డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ బి శేషరామయ్య ఆగస్టు 26 వ తేదీన ఉత్తర్వు చేశారు.

శ్రీ అళ్ళ మల్లికార్జునరావును అధ్యక్షులుగా నియమించారు. గన్నవరం తాలూకా సహకారశాఖ అధికారిని అదికార సభ్యులుగా నియమించారు. కొత్త పాలకవర్గం ఆగస్టు 30 న బాధ్యతలను స్వీకరించింది.

మూడు బ్యాంకుల అధిపతుల పదవీ కాలము పొడిగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

మూడు బ్యాంకుల అధిపతుల పదవీ కాలాన్ని ప్రభుత్వం మరొక్క పొడిగించింది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లబోర్డు చైర్మన్ గా శ్రీ టి. ఆర్. తురి 1977 జులై 31 వరకు కొనసాగుతారు.

యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లబోర్డు చైర్మన్‌గా శ్రీ ఎం. సేన్‌శర్మ, దేనాబ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లబోర్డు అధ్యక్షులుగా శ్రీ అర్. ఎ గుర్ మహమ్మద్‌లు కూడా తమ పదవులలో 1977 జులై 31 వరకు కొనసాగుతారని ఒక అధికార ప్రకటన తెలిపింది.

అప్పులబంచును

భవనములు, తిరిగేటరులు, షాపులు, టూములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, లిమిటెడ్ కంపెనీలు. పెద్ద ఇండస్ట్రీలు మొదలగు వాని తనఖాపై సహేతుకమైన వడ్డీరేటుతో వ్యాపారాభివృద్ధికి రు. 10,000 అంతకు మించిన మొత్తానికి ఋణములు లభించును. ఇంగ్లీషులో వ్రాయండి.

Swastik Finance Corporation
292/302–Shanti Nivas,
2nd Floor, V. P. Road,
Prarthana Samaj
BOMBAY - 400004.
Phone : 381131.

UPSC Advt. No. 36

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. One Sr Training Offcr, Tractor Training & Testing Station, Budni (M.P.) Agri & Irrig Min. *(Post temp, likely to continue).*
Pay Rs. 1100-50-1600. Age: Not exceeding 40 yrs. EQ. Deg in Agril Engg or Mech engg or eqv. 5 yrs exp in handling repair & maintenance of Tractors & other Power operated Agril Machinery used in Mech cultivation (incl teaching exp in Agril Machinery & Workshop Mngment).
2. One Dy Dir (Dev), Dte of Tobacco Dev, Agri & Irrig Min. *(Post temp) (Resvd for SC)*
Pay Rs.1100-50-1600. Age: Not exceeding 45 years EQ: M Sc. deg in Botany or Agril Botany or Agri with specialisation in Agronomy/Plant Breeding & Genetics with particular ref to tobacco crop or eqv. 5 yrs exp of dev/planning work.
3. One Instructor (Fishing), Central Instt of Fisheries Operatives, Cochin, Madras Unit, Agri & Irrig Min *(Post temp, likely to continue indef) (Resvd for ST, failing unresvd).*
Pay. Rs 700-40-900-EB-40-1100-50-1300. Age Not exceeding 40 yrs. EQ. (i) Deg in Zoology/Chemistry/Biochemistry/Oceanography or eqv. (ii) 5 yrs (3 yrs in the case of candidates with post-grad quals) exp in conducting fishing operations. *OR* (i) Deg in Mech Engg/Automobile Engg/Marine Engg/Naval Architecture or eqv. (ii) Pract exp in conducting Fishing Operations. *Or* Certificate of competency as Skipper of Fishing Vessel granted under the Merchent Shipping Act, 1958
4. One Veterinary Offcr, Andaman Forest Deptt, Andaman & Nicobar Admn. *(Post pmt, apptt on temp basis).*
Pay Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 35 yrs EQ: (i) Deg or Dip in Vet Sc. (ii) Knowledge of the diseases of elephants & their treatment. (iii) 2 yrs pract exp.
5. One SSO-II, Electronics & Radar Dev Estt, Bangalore, Def Min. *(Post temp, likely to continue indef) (Resvd for SC, failing unresvd).*
Pay Rs. 700-40-900-EB-40-1100-50-1300 Age. Pref below 30 yrs EQ: II Cl deg in Telecom Engg or II Cl Master's deg in Physics with Electronics as a special subject. 2 yrs exp in the design of linear/log solid state amplifiers or digital circuits for radar systems.
6 Two Executive Engrs (Civil), A.I.R., I & B Min. *(Posts pmt) (1 post each exclusively resvd for SC & ST).*
Pay: Rs. 1100-50-1600 Age: Not exceeding 40 yrs. EQ: Deg in Civil Engg or eqv. 5 yrs exp in the profession.
7. One Lecturer in Radiology, G.B. Pant Hospital, New Delhi, Health & F P. Min. *(Post temp, likely to continue indef) (Resvd for SC).*
Pay Rs. 1100-50-1600-EB-60-1800 plus NPA at the following rates 1 to 3 stages Rs 300, 4 to 6 stages Rs 450, 7 to 9 stages Rs 400 10 to 12 stages Rs. 450 & 13 to 14 stages Rs 500 p m. Age: Not exceeding 50 yrs EQ (i) A recog medical qual (ii) Post-grad deg quals in Radiology i e. M D. (Radiology) or M D, MRCP with Radiology as special subject, DMRT (2 yrs course), DMRE (2 yrs course) or eqv (iii) 3 yrs exp as Registrar/Tutor/Demonstrator in Radiology in a medical college/teaching Instn
8. Two Dirs, Central Poultry Breeding Farm, Bombay & Delhi, Agri & Irrig Min. *(Posts temp, likely to continue on yr to yr basis).*
Pay Rs. 1300-50-1700 Age Not exceeding 45 yrs. EQ (i) Deg in Agri/Animal Husbandry/Vet Sc or eqv. (ii) Post-grad deg in Poultry Genetics & Breeding or in Poultry Husbandry with Po

ప్రజల అవసరాలకే రాజ్యాంగ సవరణలు

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ముగింపు సమావేశంలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2

"పెరుగుతున్న ప్రజల అవసరాలు తీర్చేందుకు రాజ్యాంగ సవరణ లుద్దేశించ బడ్డాయని ప్రధాని శ్రీమతి గాంధీ నొక్కి వక్కాణించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ జనరల్‌బాడీ ముగింపు సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు

"వివేకపూర్వక రాజ్యాంగంలోలోటుపాట్లు ఉండక తప్పదు, సమాజమూ, ఆర్థిక పరిస్థితులూ మారుతున్నపుడు రాజ్యాంగానికి మార్పులు అవసరం.

"లక్ష్య సాధనలో ప్రతిబంధకాలు తొలగించడానికీ, పెరిగే ప్రజావసరాలు తీర్చడానికీ రాజ్యాంగ మార్పుల అవశ్యకతను ఎన్నికల సమయంలోనే మనం పేర్కొన్నాం.

"రాజ్యాంగానికి కొన్నిసార్లు వక్రభాష్యం చెప్పడం జరిగింది. కనుక బాష్యాలను వివరించడం అవసరం. అందుకే ఈ సవరణలు.

సవరణలపై తర్కం ప్రతిపక్షాలకు అవకాశాలిస్తాం. ఈ విషయంలోనూ, ఇతర దేశాలలో భారత విదేశాంగ విధానానికి సంబంధించి ప్రతిపక్షాలలో వ్యక్తం. చేస్తున్న అభిప్రాయాలకు సంబంధించిన అంశం పడలింపుగా వుంటుంది.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య తర్కానికి సమాధానం చెపుతూ 30 సంవత్సరాల అనంతరం ఇటువంటి చర్య తీసుకోవడంలని, అది కూడా అనేక దేశాల్లో ప్రవేశపెట్టిన అనంతరం జరిగిందన్నారు.

ఇతర మార్గాల ద్వారా సంవత్సరానికి రు. 5 వేలకుపైగా ఆదాయంవచ్చే పట్టాలు పెన్షన్ నిరాకరించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా పెట్టిన ప్రతిపాదన సభ తిరస్కరించింది

శ్రీరఘురామయ్య మాట్లాడుతూ సభ్యుడు జీవితకాలం రు. 5 వేలకుపైగా ఆదాయం ప్రతిసంవత్సరం పొందగలడని నమ్మకం లేదన్నారు.

శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి (జనసంఘ్) చెప్పినట్లు మరో ఇతర ఎంత ఈ విషయం నిర్ణయం చేసినట్లయితే అది సభా సభ్యుల భంగకరం కాగలదని మంత్రి అన్నారు.

5 సంవత్సరాల లోపు ఎప్పుడైన లోక్ సభను రద్దు చేసినట్లయితే, ఏ సభ్యుడైనా పెన్షన్ పొందకూడదన్నారు. 5 సంవత్సరాల గడువు చాలా బాగుందని అయన చెప్పారు.

మాజీ ఎం.పి.లకు పెన్షన్ చెల్లించే సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించగలవు

సభ పరిశీలనకు బిల్లును ప్రవేశపెడుతూ శ్రీ రఘురామయ్య, భారతదేశంలో పార్లమెంటు సభ్యులకు చెల్లించే వేతనం చాలా తక్కువని అందువల్ల పెన్షన్ సౌకర్యం కల్పించడం ఎంతైనా తగిన చర్య అని అన్నారు.

భూపేష్‌గుప్తా మాట్లాడుతూ పేదవర్గాల నుండి వచ్చినవారు అనేకులున్నారు, కనుక పెన్షన్ అవసరమే, అయితే అవసరమైన వారికే ఉండాలని అన్నారు.

చలనచిత్ర నిర్మాత వద్ద రు.25 లక్షల గుప్తధనం పట్టివేత

బొంబాయి, సెప్టెంబర్ 2

చలనచిత్ర నిర్మాత - ఎంపిక్‌దారుని నివాస వ్యాపార భవనాలపై బొంబాయికి చెందిన ఆదాయపన్ను అధికార్లు నేడు దాడి జరిపి రు 25 లక్షల గుప్త ధనాన్ని వెలికి తీశారు.

అధికార్ల ప్రకారం, తాను జరిపిన సోదాలో పెద మొత్తంలో పన్ను ఎగవేసినట్లు చెప్పారు.

ఈ విత్రాతకు ఆదాయం కొన్ని సంవత్సరాలుగా సంవత్సరానికి రు 6 వేల నుండి రు. 25 వేల వరకు ఉన్నట్లు మాత్రమే తెలిపారు

గత 8 సంవత్సరాలనుండి ఆదాయపు పన్ను శాఖకు ఎటువంటి వివరాలు అందజెయ్యలేదు.

ఆయనకు నగరంలో మొత్తం ఎనిమిది పెద్ద ఫ్లాట్‌లు ఉన్నాయి. అందులో ఆయన రెంటిలో నివసిస్తున్నారు. తన్కినవి భార్య, కూతుర్ల పేర్లతో వ్రాశారు. వీటి ఆదాయం నెలకు రు. 11 వేలు ఉంటుంది.

ఆయనకు 6 కార్లు, 10 రేసు కోడ్సు గుర్రాలున్నాయి గుర్రాలను కొనేందుకు రు. 11 లక్షలు ఖర్చు చేశారు.

అందులో 9 లక్షల రూపాయలు నగదు చెల్లించారు.

రు. 14 లక్షలకు బీమా చేశారు. వివిధ వ్యాపార సంస్థల్లో రు 6 లక్షల పెట్టుబడులున్నాయి ఆయన మోషన్ చిత్రాలు నిర్మించి వేశారు.

శ్రీ ఎ. రామస్వామి అయ్యర్ (బీమా విభాగం డైరెక్టర్) నాయకత్వంలో శ్రీఆర్. ఎస్ మూర్తి (ఇందిరజెన్సు డి పూటి డైరెక్టర్, శ్రీ ఎం. ఎ. పాయ్ (అసిస్టెంట్ డైరెక్టర్)లు ఈ సోదాలు నిర్వహించారు.

ఎం.పి.లకు పెన్షన్ చెల్లించే బిల్లు

పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లి, సెప్టెంబర్ 2

పార్లమెంటు సభ్యులకు పెన్షన్ అవకాశం కల్పించే బిల్లును నేడు పార్లమెంట్ ఆమోదించింది. వేతనాలు, తదితర అలవెన్సుల (సవరణ) బిల్లును రాజ్యసభ ఆమోదించడంతో పెన్షన్ బిల్లు ఆమోదంపొందింది.

ఈ బిల్లు వలన మాజీ ఎం.పి. లకు 5 సంవత్సరాల సర్వీసుగలవారికి రు. 300 నుండి రు. 500 వరకు పెన్షన్ చెల్లిస్తారు. సమావేశ కాలంలో సభ్యులనిమాన ప్రయాణాలకు సంబంధించిన అంశం పడలింపుగా వుంటుంది.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె రఘురామయ్య తర్కానికి సమాధానం చెపుతూ 30 సంవత్సరాల అనంతరం ఇటువంటి చర్య తీసుకోవడంలని, అది కూడా అనేక దేశాల్లో ప్రవేశపెట్టిన అనంతరం జరిగిందన్నారు.

ఇతర మార్గాల ద్వారా సంవత్సరానికి రు. 5 వేలకుపైగా ఆదాయంవచ్చే సభ్యులు పెన్షన్ నిరాకరించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా పెట్టిన ప్రతిపాదన సభ తిరస్కరించింది

శ్రీరఘురామయ్య మాట్లాడుతూ సభ్యుడు జీవితకాలం రు. 5 వేలకుపైగా ఆదాయం ప్రతిసంవత్సరం పొందగలడని నమ్మకం లేదన్నారు.

శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి (జనసంఘ్ చెప్పినట్లు మరో ఇతర ఎంత ఈ విషయం నిర్ణయం చేసినట్లయితే అది సభా సభ్యుల భంగకరం కాగలదని మంత్రి అన్నారు.

5 సంవత్సరాల లోపు ఎప్పుడైన లోక్ సభను రద్దు చేసినట్లయితే, ఏ సభ్యుడైనా పెన్షన్ పొందకూడదన్నారు. 5 సంవత్సరాల గడువు చాలా బాగుందని అయన చెప్పారు.

మాజీ ఎం.పి.లకు పెన్షన్ చెల్లించే సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించగలవు

సభ పరిశీలనకు బిల్లును ప్రవేశపెడుతూ శ్రీ రఘురామయ్య, భారతదేశంలో పార్లమెంటు సభ్యులకు చెల్లించే వేతనం చాలా తక్కువని అందువల్ల పెన్షన్ సౌకర్యం కల్పించడం ఎంతైనా తగిన చర్య అని అన్నారు.

భూపేష్‌గుప్తా మాట్లాడుతూ పేదవర్గాల నుండి వచ్చినవారు అనేకులున్నారు, కనుక పెన్షన్ అవసరమే, అయితే అవసరమైన వారికే ఉండాలని అన్నారు.

రవాణా సౌకర్యాల అభివృద్ధికి చర్యలు : శ్రీ చేబ్రోలు హనుమయ్య హామీ

విజయవాడ, సెప్టెంబర్ 2

ప్రజా వినియోగ సర్వీసులైన రవాణా సౌకర్యాలను విస్తృతంచేయడానికి, అయిదు మైళ్ళ దూరంలో ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య హామీ ఇచ్చారు.

నూతనంగా మంత్రి అయిన సందర్భంగా నిన్న రాత్రి విజయవాడ పట్టణ అభిమాన సంఘం ఏర్పాటుచేసిన సన్మాన సభలో ఆయన ప్రసంగించారు.

రవాణా సౌకర్యాల విస్తరణకు, అభివృద్ధికి రోడ్లు భవనాల మంత్రిత్వశాఖ సహకారం అత్యంత ఆవశ్యకమని అయన చెప్పారు. రాష్ట్రంలో రోడ్లు వాహనాల వల్ల ప్రతి ఏటా సమారు రూపంలో మొత్తం రు. 28 కోట్ల ఆదాయం వస్తోందని అయిందులో ఒక్క ఆర్. టి. సి. రు 12 కోట్లు చెల్లిస్తోందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయటానికి, మెరుగుపరచడానికి ప్రజలు సహకారం. సహకారంఅందచేయాలని శ్రీ హనుమయ్య విజ్ఞప్తి చేశారు.

సభకు అధ్యక్షత వహించిన పి.డబ్ల్యు.డి మంత్రి శ్రీ తనుమోలు వెంకటరావు ప్రసంగిస్తూ రవాణాశాఖ అభివృద్ధికి తాము తోడ్పడతామని, ప్రజలకు మంచి రవాణా సౌకర్యాలు కలుగజేయడానికి, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు

రాష్ట్ర యాత్రిక కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు, సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీఅన్నె రాఘవాచార్యులు, శ్రీ వల్లిపుశెట్టి వెంకట సుబ్బారావు మంత్రి శ్రీ హనుమయ్యను అభినందిస్తూ మాట్లాడారు.

మంత్రులకు శ్రీ గారపాటి వెంకటేశ్వరరావు సూతన వస్త్రాలను బహూకరించారు.

తొలుత శ్రీ బొప్పన కుటుంబరావు స్వాగతం చెప్పారు, శ్రీయుతులు వీరమాదనేని సుబ్బారావు, తనుమోలు వెంకయ్య, బలాపాని దత్తు, తనుమోలు శేషగిరిరావు ప్రభృతులు శ్రీ హనుమయ్య, వెంకటరావులకు పూలమాలలు వేశారు.

అతిథేయ సంఘం తరపున ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి శ్రీ కలపాటి దత్త వందన సమర్పణ చేస్తూ విజయవాడ నట్టణంలో రోడ్లను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు

కుటుంబనియంత్రణ ప్రోత్సాహక చర్యలు

తమిళనాడు ప్రభుత్వం యోచన

మద్రాసు, సెప్టెంబర్ 2

పరిమితి కుటుంబాన్ని ప్రజలు అంగీకరించేటట్లు అనేక ప్రోత్సాహాలు ఆందజేయ చూపించే విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం యోచన చేస్తున్నదని గవర్నర్ సలహాదారు శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం నిన్న తెలిపారు.

ఈ సంవత్సరం కుటుంబ నియంత్రణలో కష్టతరమైన లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం కట్టుబడి వుందని అయన అన్నారు.

శ్రీ సుబ్రమణ్యం నేడు ప్రముఖ పారిశ్రామిక సంస్థలతో జరిపిన చర్చల్లో కుటుంబ నియంత్రణ పథకం అమలుకు, అనుసరించే సహాయ కార్యక్రమాలకు వారి సహాయాన్ని కోరారు.

తమ పరిశీలనల్లో నవి చేసే కార్మికుల్లోనే కాకుండా, పరిశ్రమలున్న ప్రాంతాల్లోని ప్రజల్లోకూడా పారిశ్రామికవేత్తలు కుటుంబ నియంత్రణను గురించి ప్రచారం చేసి ప్రోత్సహించాలని కోరారు.

జనసంఘ్ సభ్యుని ప్రవర్తనపై విచారణకు రాజ్యసభ కమిటీ

న్యూఢిలి సెప్టెంబరు 2

జనసంఘ్‌కు చెందిన రాజ్యసభ సభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ప్రవర్తన, కార్యకలాపాలపై విచారణ జరిపేందుకు సభాసంఘం నియమించాలని ప్రతిపాదించిన అధికార త్రిసభ్యుల్ని నేడు రాజ్యసభ ఆమోదించింది.

భారతదేశంలోనూ, విదేశాల్లోనూ గత సంవత్సరకాలంలో ఆయన కార్యకలాపాలను యీ కమిటీ పరిశీలించి వచ్చే సమావేశం మొదటి వారంలో సభకు సమర్పిస్తుంది.

పదిమంది సభ్యులుగల ఈ కమిటీకి సభ ఉపాధ్యక్షులు శ్రీ గౌరి మురహరి నాయకత్వం వహిస్తారు.

సభ్యుని ప్రవర్తన, కార్యకలాపాలు సభ్యుల ప్రమాణాలకుఅనుగుణ్యంగావున్నవా లేవా అనే విషయాన్ని ఈ కమిటి పరిశీలించి తన సిఫారసులను సభకు సమర్పిస్తున్నది

సదరు సభ్యుని కార్యకలాపాలకు సంబంధించి సాక్ష్యాలను మౌఖికంగానైనా, వ్రాతపూర్వకంగానైనా ఏవి అధికారం ఈ కమిటికి వుంటుంది

ఈ కమిటీలో రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ, హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతా, శ్రీయుతులు ఎ ఆర్. అంతూలే, ఎన్. కె. భట్, సి. కె. దఫ్తారీ, భూపేష్‌గుప్తా, సురేంద్రనారాయణ ముల్లా, రామప్రతాప్‌సింగ్, డి. పి సింగ్ వున్నారు.

ఐదుగురు సభ్యులు హాజరైన ఈ కమిటీ కోరం పూర్తి అయినట్టు పరిగణిస్తారు.

పార్లమెంటును, సభ్యులను, ప్రభుత్వాన్ని, జాతిమొత్తాన్ని అవమానపరిచి, అప్రతిష్ఠ చేసేందుకు ఉద్దేశించిన భారత వ్యతిరేక ప్రచారంతో సహా శ్రీ స్వామి కార్యకలాపాల్లో వున్నాయని శ్రీ ఓమ్ మెహతా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ అన్నారు

ఇలాంటి తప్పిదములకు, న్యాయానికి భంగకరమైన విధానానికి కట్టుబడకుండా తప్పడమైన ఉత్తర్వులను ఉల్లంఘించిన ఈ జనసంఘ్ సభ్యుని ప్రవర్తనకు సభకు చెందిన ఒక సభ్యుని ప్రవర్తనకు తగ్గట్టుగా లేదని మంత్రి తెలిపారు.

ఒక పార్లమెంటు సభ్యుని వర్తనకు పూర్తిగా విరుద్ధమైన ఎనుకు శ్రీ స్వామి చేసినట్లు అర్థాంతరాయని శ్రీ మెహతా అన్నారు.

కెనడా పత్రికకు ఇంటర్వ్యూ

కెనడా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత పార్లమెంటును ఒక "ఇండియన్ పార్లమెంటు,గా అయన వర్ణించాడని, అటువంటి ప్రకటనలు జాతి వ్యతిరేకమైనవిగా మ్మాత్రమే పరిణమించ ఇదితాయని మంత్రి అన్నారు.

ఢిల్లిలో జీవితాన్ని స్తంభింపచేస్తానని తదితర విచ్ఛిన్నకర విషయాలనూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించే తన పథకాలనూ ఇంటర్వ్యూలో చెప్పారని అయన అన్నారు.

ఇంకా శ్రీ స్వామి లండన్‌లో "ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియన్ సొసైటీ ఇంటర్నేషనల్"ను స్థాపించి దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేశారు. మొత్తం విషయాన్ని సభ్యులు, సభా హక్కుల కమిటీ పరిశీలించాల్సి వుందన్నారు.

ఆగస్టు 10 న "మోసగించి" సభలో ప్రవేశించి అధ్యక్షులు సంతాన తీర్మానాన్ని ప్రస్తావిస్తుండగా సభా కార్యక్రమానికి భంగం కలిగించారు. సభవల్ల అయనకు గల గౌరవాన్ని ప్రదర్శించారు

సభ్యుడు సభకు దాదాపు 60 రోజుల పాటు హాజరు కాకుండానే దిన భత్యాన్ని రాకపోకల ఖర్చులు పుచ్చుకున్నాడని మంత్రి చెప్పారు.

తర్వు సందర్భంగా తీర్మానాన్ని శ్రీయుతులు సర్దార్ అమ్జద్ అలీ, వి. పి. రాజు, హెచ్.డి మాలవీయా (కాం) యోగీంద్ర శర్మ (కమ్యూనిస్టు) గట్టిగా బలపరిచారు.

పార్లమెంట్ సభ్యుని ప్రవర్తనపై దర్యాప్తు జరిపేందుకు ఇటువంటి కమిటీ ఏర్పాటు చేయడం యిదే మొదటిసారికాదని 1951 లో జవహర్‌లాల్ నెహ్రూ లోక్ సభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించి శ్రీ హెచ్ జి.ముద్గల్ ప్రవర్తన దర్యాప్తుకు కమిటినియమించారని శ్రీ రాజు అన్నారు.

భారత్ వ్యతిరేక ప్రచారంతో సహా అరెస్టును తప్పించుకొని తిరగడం ఒక పార్లమెంటు సభ్యునికి పూర్తిగా తగినదని అని శ్రీ మాలవీయా అన్నారు.

పలు దేశాలకు ఏ మానాల్లో వెళ్ళడం, భారత వ్యతిరేక ప్రచారం చేయడంలో శ్రీ స్వామికి సి. ఐ. ఎ., కొన్ని దేశాలు డబ్బు సహాయం చేశాయి. అటువంటివ్యక్తి సభ సభ్యత్వానికి అర్హుడు కాదు అయినను ఎంత తొందరగా తొలగిస్తే పార్లమెంటుకు అంత మంచిదని శ్రీ మాలవీయ అన్నారు.

దేశ ప్రతిష్టకు ఏవిధంగా అయన కింద పరిచాడనే అంశంపై కమిటీ దర్యాప్తు జరగాలని దీనిపై తర్వ తీసుకొని నిర్ణయం మన దేశంలో పార్లమెంటు మనుగడే అంతమౌతుందని శ్రీ యోగీంద్రశర్మ అన్నారు.

మార్క్సిస్టు సభ్యుని వ్యతిరేకత

తీర్మానాన్ని మార్క్సిస్టుపార్టీ సభ్యుడు శ్రీ విశ్వనాథమేనన్ వ్యతిరేకించారు. ఎటువంటి తీర్మానాన్ని సమర్థించడం, దానికి వ్యతిరేకంగా దేశంలోనూ, విదేశాల్లోనూ ప్రచారం చేయడం ఒక పార్లమెంటేరియన్ ప్రాథమిక హక్కు అని అయన అన్నారు.

శ్రీ స్వామి ఆగస్టు 10 న అకస్మాత్తుగా సభలో కనిపించినప్పుడు అరెస్టు చేయడంలో మంత్రి ఉపయోగించిన శ్రీవిశ్వనాథమేనన్ చేసిన ఆరోపణను శ్రీ మెహతా తిరస్కరించారు.

ఒక సభ్యుడు సభలో ప్రవేశించి తన స్థానంలో కూర్చున్నప్పుడు ఆయనను అరెస్టు చేయడం నా బాధ్యత కాదు. అ పని చేసేవాడు వేరే వున్నాడు అని మంత్రి సమాధానమిచ్చారు.

సభా గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఆయన్ని అరెస్టు చేయలేదన్నారు.

పార్లమెంటు గౌరవాన్ని మేము నిలబెట్టాం. సభ్యులెవరిని కూడా పార్లమెంటు ఆవరణలో అరెస్టు చేయలేదు పార్లమెంటులో గానీ, లాబీలోగాని మేము ఎన్నడుపోలీసును ప్రయోగించలేదు అని మంత్రి వివరించారు.

సభ్యుడు సభలో ప్రవేశించి అంత వేరంగా ప్రవర్తిస్తాడని ఎవరూ వూహించలేదు ఆగస్టు 10న సభాధ్యక్షులు సభలో ప్రవేశించగానే అందరూ గౌరవ సూచకంగా నిలబడ్డారు. అవును శ్రీస్వామి సభలో ప్రవేశించి గట్టిగా అరచి వెళ్ళిపోయారు. ఇది ఒక పార్లమెంటు సభ్యుడు చేయకూడని పని. అయన కార్యకలాపాలకు సంబంధించి కమిటికి ఇంకా ఎంతో సమాధానం అందజేయగలను కమిటిలో అందరూ సభాహక్కుల కమిటీ సభ్యులుండునట్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి అన్నారు.

అయన పాస్‌పోర్టును ప్రభుత్వం రద్దు చేసింది. ఈ విషయాన్ని అయనకు తెలియచేయటం జరిగింది అని మంత్రి సభకు తెలియ పరిచారు.

16 సంవత్సరాలుగా పలువురిని మోసం చేసిన ఘరానా దంపతుల అరెస్టు

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, సెప్టెంబరు 2

డాబు దర్పం చూపించి పెద్దమనుషులుగా నటిస్తూ పెళ్ళిళ్ళ పలువురిని మోసగించిన ఘరానా "దంపతులను" పోలీసులు యిక్కడ అరెస్టుచేశారు.

ఈ ఘరానా దంపతులు రైళ్ళల్లో, బస్సుల్లో ప్రక్కనున్న వారితో పరిచయాలు చేసుకొనేవారు. వాళ్ళను మంచి హోటల్స్‌కు తీసుకువెళ్ళేవారు బిల్లులు తామే చెల్లించేవారు. అర్థరాత్రి సమయంలో సూటు కేసులు దొంగిలించుకు పోయేవారు. ఇదొక తరహా మోసం. ఎద్దైనా ఒక గ్రామంలో మకాం పెట్టేవారు. చాల మర్యాదస్తులుగా వ్యవహరించేవారు. నమ్మకం కుదిరిన తర్వాత అమాయకుల వద్దనుండి ఏదో ఒక మిషపై నగలు తీసుకొని పారిపోయేవారు. ఇదొక తరహా మోసం. మరి కొన్నిచోట్ల వివాహ సంబంధాలు చూసే పెద్ద మనుషులుగా వ్యవహరించే వారు. మోసం మారినప్పుడల్లా పేర్లు మార్చుకొనేవారు. ఈ విధంగా యీ "దంపతులు" కాకినాడ, కావలి ఇమ్మడి, మచిలీపట్నం, ఒంగోలు కాజ, కర్నూలు, ఎలూరు, చిత్తూరు, గుంటూరు, కృష్ణాజిల్లాలలో గత 16 సంవత్సరాలుగా ఎందరినో మోసం చేశారు. బదులు వందల సవర్లపైగా బంగారాన్ని అమాయకులనుండి కాజేశారు.

కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా పుప్పుడి గ్రామంలో చెందిన ఏ కాకి అన్న పూర్ణమ్మ 1960 లో తన భర్తతో సంబంధాలు వదులుకొని కామినేని సత్యనారాయణతో అక్రమసంబంధాలు పెట్టుకున్నది. ఇద్దరు దంపతులుగా నటిస్తూ యీ విధంగా మోసాలు చేశారు. అమెరికాలో నాలుగు పేళ్ళు కలిసి వుంటాయి. వీరిద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

పట్టణ డి యస్.పి. శ్రీ కాజేరావు రామచంద్రుడు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. మోక్షేశ్వరరెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. యస్. యన్. రెడ్డి నేరస్తులను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

1976 లో ప్రపంచ ఎగుమతుల్లో 10శాతం పెరుగుదల

న్యూఢిల్లి, సెప్టెంబరు 2

ప్రపంచ ఎగుమతుల మొత్తం 1976 లో గత సంవత్సరం ఎగుమతులకంటే 10శాతం ఎక్కువ జరుగుతాయి. 1974 లో ఎగుమతుల కంటే యిది 4 శాతం ఎక్కువ వుంటాయి.

1975 76 సంవత్సరానికి జెపీలాలోని వాణిజ్యం, బారిస్‌పై సాధారణ ఒప్పందం సంస్థ జరిపిన సర్వేలో ఈ విషయం వెల్లడయింది

1976 లో పారిశ్రామిక దేశాల విదేశీ వాణిజ్యం బాటి ఉత్పత్తి కంటే వేగంగా పెరుగుతుందని సర్వే తెలిపింది.

18 మాసాల్లో 268 కొత్త రైళ్లు

న్యూఢిల్లి, సెప్టెంబరు 2

శ్రీ కమలాపతి త్రిపాఠీ రైల్వేమంత్రిగా నియమింపబడిన గత 18 మాసాల కాలంలో సగటున ప్రతి రెండవరోజు ఒక నూతన రైలుసర్వీసు ప్రవేశపెట్టడం, లేదా ఉన్న రైలును మరికొన్ని ప్రదేశాలకు విస్తరించి చెయ్యడం జరిగిందని అధికార ప్రతినిధి తెలియజేశారు.

ఈ కాలంలో 268 ప్యాసింజరు రైళ్ళను ప్రవేశపెట్టారు. వీటిలో 75 పట్టణ మరియు ప్రాంతాలతో సంబంధం కలిగినవి. 30 ఇతర ప్రాంతాల్లోను ప్రవేశపెట్టారు.

కాశీవిశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్, నిజాముద్దీన్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, జయంతి-జనత, ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఈ కాలంలోనే ప్రవేశపెట్టారు.

సెప్టెంబరు 5 న గుంటూరుజిల్లా అభివృద్ధి మహాసభ

గుంటూరు సెప్టెంబరు2

కాంగ్రెస్ సంస్థాగత సంఘం ఆధ్వర్యాన ఈ నెల 5 న యిక్కడి కన్యకాపరమేశ్వరీ సత్రం హాలులో గుంటూరు జిల్లా అభివృద్ధి మహాసభ జరుగుతుంది.

ఈ మహాసభకు రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు ఎం వి కృష్ణారావు, కె. వి. కేశవులు, చేబ్రోలు హనుమయ్య, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి నల్లమల గిరిప్రసాద్ పాల్గొంటారు.

1.55 లక్షల ఎకరాల మిగులు భూమి

పాట్నా, సెప్టెంబర్ 2

భూ సంస్కరణల చట్టంక్రింద మిగులు భూమి సేకరణ లక్ష్యాల సాధనలో మహారాష్ట్ర తర్వాత బీహార్ రెండవ స్థానాన్ని ఆక్రమిస్తోంది.

మహారాష్ట్రలో సేకరణ లక్ష్యం 3.70 లక్షల ఎకరాలు కాగా యింతవరకూ 3.07 లక్షల ఎకరాలు సేకరించింది. బీహార్‌లో సేకరణ లక్ష్యం 2 లక్షల ఎకరాలుండగా యింతవరకూ 1 55 లక్షల ఎకరాలు సేకరించింది.

90 పైసలకే 'జనతా భోజనం'

చిలకలూరిపేట హోటల్ యజమాని ఆదర్శం

చిలకలూరిపేట, సెప్టెంబరు 2

స్థానిక బృందావన్ హోటల్ యజమాని శ్రీ కొడుమంచి సాంబశివరావు ఆగస్టు 19 నుండి 90 పైసలకే జనతా భోజనం ఏర్పాటు చేశారు. ఈ జనతా భోజనశాలకు పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ మేకతోటి సిద్దయ్య ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ మాజేటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ పోపేపల్లి సాంబయ్య, కళాసదన్ అధ్యక్షులు శ్రీ కందిమళ్ళ నారాయణమూర్తి, పట్టణ కాంగ్రెస్ నాయకులు శ్రీ నాసయ్య, ఏరియా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కరణం నరసింగరావు, శ్రీ గోవర్ధన్ మాట్లాడారు.

ఏరియా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ సి. రామ్మోహన్, పట్టణ ప్రజానాట్య మండలి తరపున శ్రీ శివకుమార్ కృష్ణజ్ఞాలివందనలు తెలుపుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు చాలా సౌకర్యం కలిగించే యీ కార్యక్రమం చేపట్టిన శ్రీ పాండురావు పజా నాట్యమండలి సభ్యులు కావటం ఆనందదాయకమన్నారు.

కళావ్యాపారస్తుల సంఘ అధ్యక్షులు శ్రీ పోతురాజు, పట్టణ ప్రముఖులు శ్రీ మల్లెల బుచ్చాలు హోటల్ యజమానికి అభినందనలు తెలిపారు. (వి. వి.)

కేంద్ర అమ్మకంపన్ను (సవరణ) బిల్లుకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిలి, సెప్టెంబరు 3

కేంద్ర అమ్మకం పన్ను (సవరణ) బిల్లును పన్నా పార్లమెంట్లు ఆమోదించింది

కొన్ని వస్తువుపై రాష్ట్రాలఅమ్మకం పన్ను మినహాయింపు ఎగుమతుల సంస్థలకు, ఎగుమతుల సంస్థలను క్రమబద్ధం చేసే సంస్థలకు అమ్మే వస్తువులు కూడా ఈ బిల్లు క్రిందకు వస్తాయి.

1956 కేంద్ర అమ్మకం పన్నుచట్టం సవరణ బిల్లును లోక్‌సభలో ఆమోదించిన తర్వాత రాజ్యసభలో చర్చకు నడువచ్చింది రాజ్యాంగంలోని ఆర్టికల్ 286 కు ఉన్నటువంటి హక్కును మాత్రమే ఈ బిల్లు అమలు జరపుతుందని తర్వకు సమాధానంగా రెవిన్యూ బ్యాంకింగ్ మంత్రి శ్రీ ప్రణాబ్ ముఖర్జీ చెప్పారు.

అమ్మకం పన్నులో కొంత సమగ్రతను తీసుకొని రావడమే ఈబిల్లు లక్ష్యమన్నారు.

కేరళలో ఒకేసారి విధించిన అమ్మకం పన్ను విధానం ఉన్నందువలన ఈ చట్టం అమలు జరిపినందువలన కొంత ఆదాయం కోల్పోవచ్చునని కూడా అయన అన్నారు. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రిత్వశాఖ, ప్రణాళికా సంఘం పరిశీలిస్తుందని హామీ యిచ్చారు.

అనేకసార్లు విధించిన అమ్మకపు పన్ను విధానం అమల్లోఉన్న అనేక రాష్ట్రాలు ఈ సవరణ క్రిందికి రావన్నారు.

అంతకుముందు ఈ బిల్లుపై తర్వను ప్రారంభిస్తూ శ్రీమతి సుమిత్రా కులకర్ణి, దానివల్ల రాష్ట్రాల ఆదాయం దెబ్బతింటుందని కనుక ప్రభుత్వం తిరిగి పరిశీలించవలసిందిగా కోరారు. దీనివలన కేరళ ఆదాయం రు 23 కోట్లు, గుజరాత్‌లో రు. 10 కోట్లు ఆదాయం తగ్గుతుంది.

శ్రీ అనందం (కాం) బిల్లును హర్షిస్తూ వెంటనే అమలు జరపాలన్నారు.

బిల్లును మద్దతుగా శ్రీ డి. పి. సిన్హా(కాం) మాట్లాడుతూ అనేకసార్లు విధించిన పన్ను విధానంవల్ల అనేక చిక్కులున్నాయని అ విధంగా పరాలు చేసిన మొత్తాన్ని రాష్ట్రాలకు కొన్ని ప్రత్యేకతలపై సంపదీ చెయ్యవలసి వుంటుందన్నారు.

దీనివల్లకేరళఆదాయం దెబ్బతింటుందని చెపుతూఇండి పెండెంటపన్నుడు శ్రీవామిదిఅలీ పూర్తిగా బిల్లును వ్యతిరేకించారు. శ్రీ విశ్వనాథ్ మీనన్ (సి. పి. ఎం.) మాట్లాడుతూ ఈ బిల్లు కేరళకు నష్టం కల్గిస్తుందన్నారు.

శ్రీ భూధే (కాం) మాట్లాడుతూ రాష్ట్రాలతో సమన్వయంగా వర్తించే విధిత్తం యీ బిల్లును వాయిదా వెయ్యాలని కోరారు.

మంత్రి శ్రీ ధర్మారెడ్డి సన్మాన సభ

వరంగల్. సెప్టెంబరు 1

రాష్ట్ర మంత్రివర్గంలో గృహనిర్మాణ అగ్రో.ఇండస్ట్రీస్ శాఖ మంత్రిగా నియమితులైన శ్రీ పి. ధర్మారెడ్డిని యిటీవల వరంగల్‌లో జిల్లా స్వర్ణకార సంఘం సన్మానం చేసింది.

సభకు డాక్టర్ కొత్తపల్లి లక్ష్మీకాంతరావు అధ్యక్షత వహించారు.

జిల్లా సంఘం తరపున శ్రీ కె. సత్యనారాయణాచారి మంత్రికి సన్మాన పత్రాన్ని సమర్పించారు.

శ్రీ బి చంద్రశేఖర్, శాసన సభ్యులు శ్రీ కాసాని నారాయణ. మాజీశాసనసభ్యురాలి సభ్యురాలు శ్రీమత

రేడియోలు కులాలు, తెగల చట్టం సవరణబిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

షెడ్యూలు కులాలు, తెగల ఉత్తర్వుల సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. లోక్‌సభ ఆమోదించిన ఈ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బిల్లును ప్రవేశపెడుతూ షెడ్యూలు కులాలు, తెగల ఉత్తర్వుల సవరణ బిల్లు, ప్రాంతీయ పరిమితుల క్రిందకు తెచ్చి కొన్ని కులాలు, తెగల వారికి ప్రయోజనం కలగకుండేందుకు ఉద్దేశించబడిందని తెలియజేశారు.

కొన్ని కులాలు, తెగలవారు కొన్ని జిల్లాలలో షెడ్యూలు కులాలు, తెగల వారుగా వర్గీకరించ బడుతున్నారని, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో వారికి ఆ గుర్తింపు లేదని తెలిపారు.

ఇదివరకే ప్రాంతీయ పరిమితులను ఈ బిల్లు రద్దు చేయగలదని, కొన్ని జిల్లాలలో షెడ్యూలు కులాలు, తెగలుగా గుర్తించబడినవారికి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో గూడా అటువంటి గుర్తింపుకల్పించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుందని ఆయన చెప్పారు.

ఈ బిల్లు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మరికొన్ని ఇతర రాష్ట్రాలలో 50 లక్షల మందికి ప్రయోజనం కలిగిస్తుందని, ప్రస్తుతం షెడ్యూలు కులాలు, తెగల వారుగా పరిగణింపబడుతున్న వారికి ఈ బిల్లు ఎటువంటి అపాకీర్యాన్ని కలిగించబడదని ఆయన చెప్పారు.

ఈ బిల్లువల్ల షెడ్యూలు కులాలు, తెగలకు చెందినవారి జనాభా పెరుగుతుంది. పరిణామంగా లోక్‌సభ, కొన్ని రాష్ట్రశాసనసభలలో రిజర్వుడ్ సీట్ల సంఖ్య పెరుగుతుంది.

అంతర్జాతీయంగా హిందీ ప్రాముఖ్యత

డాక్టర్ కరణ్‌సింగ్ వివరణ

పోర్టులూయిస్, సెప్టెంబరు

మారిషస్‌లో ద్వితీయ ప్రపంచ హిందీ మహాసభ నిర్వహించడం, అంతర్జాతీయ భాషగా హిందీ ప్రాముఖ్యతను సూచిస్తున్నదని భారత ప్రతినిధివర్గ నాయకులు డాక్టర్ కరణ్‌సింగ్ పేర్కొన్నారు. ఇక్కడ పత్రికా గోష్ఠిలో అన్నారు.

ప్రపంచంలోని గొప్ప భాషలలో హిందీ భాష ఒకటిగా ప్రపంచ ప్రజలు గుర్తిస్తున్నారని, హిందీభాషను ఎంతమంది మాట్లాడుతున్నదీ పోల్చిచూస్తే ప్రపంచంలోని మొదటి నాలుగు పెద్ద భాషలలో హిందీ ఒకటని అయనన్నాడు.

దేశాన్ని కాపాడిన అత్యవసర పరిస్థితి

మంత్రి శ్రీకరణ్‌సింగ్ వెల్లడి

డ్యూరోపైప్, (మారిషస్) సెప్టెంబరు 1

ప్రధాని శ్రీమతి గాంధీ అత్యవసర పరిస్థితి ప్రకటన, తదితర తీవ్ర దుర్యటన తీసుకొని వుండక పోతే భారత దేశంలో పరిస్థితులు క్షీణించిపోయి వుండేయని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డా॥ కరణ్ సింగ్ వెల్లడించారు అన్నారు.

మారిషస్‌లోని భారతీయులు జరిపిన సన్మానసభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కాలపు తరిత్రను భవిష్యత్‌లో వ్రాసేటప్పుడు, శ్రీమతి ఇందిరాగాంధీ దేన్ని క్లిష్ట సమయంలోకల్లోలంనుండి, నిర్విఘ్నం నుండి కాపాడిన అసమానమైన ధైర్యశాలి గాను, కృత నిశ్చయంతో కూడిన గొప్ప దేశభక్తురాలుగాను పేర్కొనడంలో ఎలాంటి అనుమానముండబోదని ఆయన అన్నారు

వెదురునగరంలో బహిరంగసభ

400 మంది గిరిజనుల పాదయాత్ర

అడ్డతీగల, సెప్టెంబరు 3

తూర్పుగోదావరిజిల్లా అడ్డతీగలకు 14 కిలోమీటర్ల దూరంలో వున్న వెదురునగరంలో గత నెల 22 న ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమంపై బహిరంగసభ జరిగింది.

మాజీ పంచాయితీ అధ్యక్షులు శ్రీ కర్రా నాగరాజు అధ్యక్షత వహించారు.

జిల్లాలోని పెద ఉలెంపాడు, గొడుగురాయి, దేవరపడుగు, చిన ఒడికర్ర, రాయిపల్లి, వంగరుపడుగు, చవిటిదిబ్బలు, పెదకొండ, దబ్బపాలెం, రొడ్డవరం, వాకిరెవులు గ్రామాలనుండి, విశాఖజిల్లా చింతపల్లి తాలూకాకు చెందిన చిడిపాలెం, మర్రిపాకలోని వంకజీడి రేవులకోట తార్పు ఎర్రగొండ, ఉల్లుగుంట గ్రామాలనుండి 400 మంది గిరిజనులు పాదయాత్రగా వర్షాన్నికూడా లెక్కచేయకుండా వచ్చి బహిరంగ సభలో పాల్గొన్నారు.

పై గ్రామాలను అడ్డతిగల గిరిజన సమితిలో కలపాలని సభ తీర్మానించింది

సభలో తాలూకా రైతుసంఘ నాయకులు శ్రీ పాపయ్యంతు సత్యనారాయణప్రసంగిస్తూ అత్యవసర పరిస్థితి; ఇరవై అంశాల ప్రకటన అనంతరం ఎప్పుడిన అవకాశాలను పేద ప్రజానీకం మరింత బద్ధకతో వినియోగించుకోవలసిన అవసరాన్ని తెలియజేశారు

స్థానిక సమస్యల పరిష్కారానికై త్రికుంటం చిన్నాలు దొర అధ్యక్షతన ఏడుగురితో ఒక కార్యాచరణ కమిటీని ఎన్నుకొన్నారు.

రాష్ట్రాలకు రు. 7.77 కోట్ల రుణ సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

మెట్రో పాలిటన్ నగరాలు జాతీయ ప్రాధాన్యతగల ప్రాంతాలలో సమగ్ర పట్టణాభివృద్ధి పథకం క్రింద జాతీయ రాజధాని ప్రాంత అభివృద్ధికి కేంద్ర వాటాకింద 1975-77 లో కేంద్ర ప్రభుత్వం రు. 7.77 కోట్ల సహాయాన్ని రాష్ట్రాలకు అందించింది.

ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, హర్యానా, రాష్ట్రాలకు ఈ సహాయం అందించబడింది.

రు. 7.77 కోట్లలో మెట్రో పాలిటన్ నగరాలు, జాతీయ ప్రాధాన్యతగల ప్రాంతాల సమగ్ర అభివృద్ధి పథకం క్రింద రు 6.42 కోట్లు, మిగిలిన రు 1.35 కోట్లు జాతీయ రాజధాని ప్రాంత అభివృద్ధి కేంద్ర పథకం క్రింద అందించబడిందని ఒక ప్రకటనలో తెలియచేయబడింది.

రుణంగా అంద చేయబడిన యీ సహాయంపై సంవత్సరానికి 5½ శాతం వడ్డీ వసూలు చేయబడుతుంది. ఈ రుణం తీసుకున్న 6 వ వార్షికోత్సవం నుండి ప్రారంభమై 20 సమాన వార్షిక వాయిదాలలో తిరిగి చెల్లింపవలసివుంది.

1976-77 లో బొంబాయి మెట్రో పాలిటన్ ప్రాంతంలోని ప్రాజెక్టులు, కార్యక్రమాలకోసం మహారాష్ట్ర ప్రభుత్వం రు 3.25 కోట్ల నగదు రుణాన్ని పొందింది. గ్రేటర్ బొంబాయిలో సమగ్ర నీటి సరఫరా ముమ్మరం ప్రాజెక్టుపై రు. 3 కోట్లు అదనపెట్టబడుతుంది. మిగిలిన రు. 25 లక్షలు రోడ్ల పాక్యాల కల్పనకు వినియోగించబడుతుంది.

ఇదే పథకం క్రింద ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రు. 70 లక్షల రుణాన్ని పొందుతుంది అహ్మదాబాదు నగర అభివృద్ధికి గుజరాత్ ప్రభుత్వానికి రు. 75 లక్షల రుణం ఇవ్వబడుతుంది.

భోపాల్, ఇందోర్ నగరాల అభివృద్ధికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం రు. 1.15 కోట్లు రుణంగా ఇవ్వబడుతుంది.

హైదరాబాద్‌లో షహర్ పథకం క్రింద రాష్ట్రప్రభుత్వం ఆ మొత్తం ఇచ్చే ప్రాజెక్టుల అమలుకు కేంద్రం రు. 57లక్షల రుణాన్ని మంజూరుచేసింది.

అదనంగా ప్రత్తి దిగుమతికి కేంద్రప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

అనుమతించిన దానికంటే అదనంగా ప్రత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్ర వాణిజ్యశాఖ భావిస్తున్నది ఈ సంవత్సరం 2 లక్షల బేళ్ళ ప్రత్తి దిగుమతికి అనుమతి యివ్వబడింది. అదనంగా ప్రత్తిని దిగుమతి చేసుకొనేందుకు వాణిజ్యశాఖ ప్రయత్నాలు ప్రారంభించింది. అదనపు దిగుమతులకు మంత్రివర్గం త్వరలో ఆమోదం తెలుపవచ్చునని తెలుస్తున్నది

2 లక్షల బేళ్ళ ప్రత్తి దిగుమతికి అవసరమగు రు. 60 కోట్ల విదేశీ మారకాన్ని విడుదల చేయటానికి ఆర్థికశాఖ అంగీకరించింది.

అయితే ధరలు పెరిగిపోకుండా ఇంకా ఎక్కువ మొత్తంలో ప్రత్తి దిగుమతి చేసుకొని నిల్వ చేయవలసి వుంటుందని వాణిజ్యశాఖ భావిస్తున్నది 1975-76 సీజనులో 66.50 లక్షల బేళ్ళనుత్తి ఉత్పత్తి కాపడ్డనపుడు ప్రత్తి విషయాల సలహాబోర్డు అంచనా.

గత సంవత్సరం మిగులు 26.31 లక్షల బేళ్ళు సంవత్సర కాలంలో దిగుమతి చేసుకున్న 1.80 లక్షల బేళ్ళతోకలుపుకొని మొత్తం ప్రత్తి సరఫరాలు 91.61 లక్షల బేళ్ళకు చేరుకుంటుందని అంచనా. అయితే వినియోగం 79.11 లక్షల బేళ్ళ వరకు వుంటుందని, అందుచేత పరిశ్రమలు పెద్దమొత్తంలో ప్రత్తి నిల్వచేయాలని వాణిజ్యశాఖ భావిస్తున్నది.

దిగుమతికి అనుమతింపబడిన రెండు లక్షల బేళ్ళలో 1.48 లక్షల బేళ్ళ దిగుమతికి భారత వస్త్రకార్పొరేషన్ ఇప్పటికే ఒప్పందాలు చేసుకున్నది. ఇందులో 74300 బేళ్ళ దిగుమతికి అమెరికాతో, 28800 బేళ్ళ దిగుమతికి టాంజానియాతో, 8400 బేళ్ళ దిగుమతికి మెక్సికోతో ఒప్పందాలు చేసుకుంది.

మిగిలిన మొత్తాన్ని అఫ్ఘానిస్థాన్, ఉస్బెకిస్థాన్, గ్రీక్, సోవియట్ యూనియన్‌ల నుండి దిగుమతి చేసుకుంటారు.

1976 వాణిజ్య ఒప్పందం ప్రకారం సోవియట్‌నుండి 11 వేల టన్నుల ముడి ప్రత్తిని దిగుమతి చేసుకునేందుకుఅవకాశం వుంది అయితే ఇంతవరకు 4 వేల టన్నులు మాత్రమే దిగుమతి చేసుకున్నారు ఇది 22 వేల బేళ్ళకు సమానం

మిగిలిన మొత్తాన్ని దిగుమతి చేసుకొనేందుకు కార్పొరేషన్ చర్యలు ప్రారంభించింది

ఇంతేకాకుండా రు. 12 కోట్ల విలువగల 20 వేల బేళ్ళ ప్రత్తిని ఈజిప్టునుండి దిగుమతి చేసుకొనేందుకు అవకాశం వుంది

ప్రత్తిపై దిగుమతి సుంకం రద్దు

దిగుమతి చేసుకున్న ప్రత్తి, దేశంలో ఉత్పత్తి అయిన ప్రత్తి ధరల మధ్య సమానత్వాన్ని సాధించేందుకుగాను ప్రత్తిపైదిగుమతి సుంకాన్ని రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది, ప్రస్తుతం దేశంలో ఉత్పత్తిఅయ్యే ప్రత్తికంటే దిగుమతి చేసుకుంటున్న ప్రత్తి ధర అధికం. దిగుమతి చేసుకున్న ప్రత్తి కేటాయింపు విషయంలో ఆర్థికంగా నష్టిష్ట వంతంగాలేని మిల్లులకు ప్రాధాన్యత యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(ఎ. పి. ఎ.)

ఖండేకర్ మృతికి రాష్ట్రపతి సంతాపం

హైదరాబాద్, సెప్టెంబరు 3

ప్రఖ్యాత మరాఠీ నవలారచయిత శ్రీ వి. ఎస్. ఖాండేకర్ మరణంపట్ల రాష్ట్రపతి శ్రీ వక్కీద్దీన్ అలీ అహ్మద్ తన సంతాపాన్ని తెలియచేస్తూ మహారాష్ట్రగవర్నరికి ఒక సందేశం పంపారు.

ఆయన మానవతావాదం, రచనా విధానంలో ప్రావీణ్యం ఒక్క మరాఠీభాష రచనలలో మాత్రమేగాక ఇతర భాషాప్రేమికులు గొప్ప ప్రభావాన్ని కల్గించింది. ఆయన కుటుంబ సభ్యులకు మహారాష్ట్ర ప్రజలకు నా సానుభూతిని తెల్పండి అని రాష్ట్రపతి తన సందేశంలో తెలిపారు.

సాహిత్య అకాడమీ సంతాపం

మరాఠీ భారత సాహిత్యాలు ఒక మహా నవలా రచయితను, విమర్శకుడిని కోల్పోయాయని సాహిత్య అకాడమి సంతాపాన్ని తెలిపింది

ఆయన మృతికి సంతాపసూచకంగా అకాడమి నిన్న మూసివేశారు.

అంత్యక్రియలు

ప్రముఖ మరాఠీ నవలా రచయిత శ్రీ ఖాండేకర్ అంత్యక్రియలు నిన్న సాయంకాలం పంచగంగా నదీఒడ్డున జరిగాయి

ఆయన ఏకైక కుమారుడు శ్రీ అవినాష్ ఖాండేకర్ చితికి నిప్పంటించారు.

నాటక రచయిత, నటుడు, దర్శకుడు శ్రీ చింతపల్లి కన్నుమూత

ఒంగోలు, సెప్టెంబరు 3

ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత దర్శకుడు శ్రీ చింతపల్లి పాపమంతారావు నిన్న మధ్యాహ్నం నెల్లూరు టి. బి. హాస్పిటల్‌లో మృతిచెందారు.

ఆయన వయస్సు 40 సంవత్సరాలు.

1950 లో స్కూల్లో నాటకాలు వేస్తూ ఉంటే నటనిగా జీవితం ప్రారంభించి, తెలుగు క్రాంతి థియేటర్‌లో యువకుడు, మానవుడు, చిరంజీవి, ఓడిపోయినవారికి తదితర ప్రయోగాత్మక, ప్రతీకాత్మక కథారూపాల్లో మంచి నటునిగా రాణించి, ఇరవయ్యో పడిలోనే "నుడిగుండాలు" ద్వారా తెలుగు రంగస్థలానికి ఓమంచి రచయితగా పరిచయమయ్యాడు శ్రీ చింతపల్లి.

గోర్కీ చలం, శ్రీ శ్రీ, కీట్స్, రచనలతో ఉత్తేజితుడై సమిధ, జ్వరిత జ్వాల, విషవలయం, మరణహోమం, శివిలాతయం మొదలయిన నాటికలేగాక మనుష్యులు, మనస్సులు, అవరోధాలు, మహాకవి, వక్షలేని దిక్కులు, తదితర నాటకాలు రాశాడు.

ఆంధ్రప్రదేశ్ ఎ. జి. వో. అసోసియేషన్ చే "ఆదర్శ" అని పిలువగల కరుణశ్రీ కళా విశారద్ చే 'ఆంధ్ర నాటక బ్రహ్మ' అని చిన్న వయస్సులోనే బిరుదు లందుకున్నారు

ఒంగోలులో పుట్టిన ఆంధ్రదేశమంతటా కలియజుట్టి గొప్ప నటుడుగా, సంభాషణ చతురత, నాటకీయత నిండిన రచయితగా ప్రతిభగల దర్శకునిగా, అనేక ఔత్సాహిక నాటక సమాజాలకు పద నిర్దేశకునిగానే గాక, యువజన సమాజ్య కార్యకర్తగా అనేక ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో వుంటూ ఇటీవల గోర్కీ సృష్టి 'అమ్మ' నవల అనువాద నాటకానికి పరిపుష్టిని చేకూర్చే ప్రయత్నం, ప్రయోగంకూడా చేశారు

గత రెండేళ్ళగా క్షయతో తీవ్ర అనారోగ్యానికి గురయి, నిన్న అనుచులు దాసారు.

ఎంటిపాడులో యువతి ఆత్మహత్య

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 3

పెంటపాడుకు చెందిన పాలకేళ్ళ యువతి సుగ్గాయమ్మ ఒంటిపై కిరసనాయిల్ పోసుకుని మరణించింది. సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ అశ్వారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్యశాల

తాడేపల్లిగూడెం పట్టణం విమలాదేవి నగర్‌లో పేదలకు ఉచితంగా చికిత్స చేసేందుకు డాక్టర్ ఎం. డి. బాషా ఇటీవల వైద్యశాల ప్రారంభించారు. ఈ వైద్యశాలలో ఉదయం 8 గంటలనుండి 10.30 గంటల వరకు పేదలకు ఉచిత వైద్యసహాయం పొందవచ్చును.

(వి. వి.)

బలహీన వర్గాలకు, సన్నకారు రైతులకు రు. 3 లక్షల రుణాలు మంజూరు

గుంటూరు సహకార సెంట్రల్ బ్యాంక్‌చే

తెనాలి, సెప్టెంబరు 3

తెనాలిలో గత నెల 25 వ తేదీన జరిగిన గుంటూరు కేంద్ర కో.ఆపరేటివ్ బ్యాంకు పాలకవర్గ సమావేశం బలహీన వర్గాలవారికి సన్నకారు రైతులకు మూడు లక్షల రూపాయలు పాడిపశువులు, వ్యవసాయపరికరాలు కొనుగోలు నిమిత్తం అప్పు మంజూరు చేసింది.

సమావేశానికి బ్యాంకు అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీరాములు అధ్యక్షత వహించారు.

కొలుత ఈ బ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వము చే ఉపాధ్యక్షులుగా నియమింపబడిన శ్రీ వనపనుందరి సత్యులు శ్రీ టి. జియ్యడు దాసు ప్రమాణస్వీకారంచేశారు.

తెనాలి హెల్త్ ఆఫీసర్ మృతి

తెనాలి మున్సిపల్ హెల్త్ ఆఫీసరు డాక్టర్ పి. సి. సత్యనారాయణరాజు గత నెల 26వ గుండె పోటుతో మరణించారు. వీరికి భార్య, ముగ్గురు ఆడపిల్లలున్నారు.

వీరి మృతికి సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ స్థానిక మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తీర్మానించింది.

(వి. వి.)

హర్యానా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుఖన్ మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సభ్యులు, హర్యానా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టెక్చాంమ్ సుఖన్ మొన్న కర్నాల్‌లో మరణించారు.

గతకొంతకాలంగా ఆయన అస్వస్థులుగా వున్నారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు.

20 సంవత్సరాల వయసులో శ్రీ సుఖన్ స్వాతంత్ర్య పోరాటంలో దుమికారు. మృత వీరుడు భగత్ సింగ్‌కు ఆయన సన్నిహిత సహచరుడు.

నౌజాన్‌భారత్ సభలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. 1934 లో ఆయన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. 1939 లో దియోలి నిర్బంధ శిబిరంలో నిర్బంధింపబడ్డారు. ఆ శిబిరంలోనే ఆయన కమ్యూనిస్టుగా మారారు.

దేశ విభజన తరువాత ఆయన ఢిల్లీకి వచ్చి డాక్టర్ కె. యం. ఆష్రఫ్‌తో కలసి పార్టీ ఉర్దూ వారిక అనామిదాక్రి నిర్వహించారు

హర్యానా రాష్ట్రం ఏర్పాటుచేయబడిన తరువాత హర్యానాలో పార్టీ నిర్మాణ బాధ్యతను స్వీకరించారు. మరణించేవరకూ ఆయన ఈ బాధ్యతనను నిర్వహిస్తూవచ్చారు.

బ్రిటిషువారి జైళ్ళలో 14 సంవత్సరాల పాటు గడిపిన శ్రీ సుఖన్ కవి, రచయిత, పాత్రికేయుడు. ఆయన భార్య శ్రీమతి కరుంతం హర్యానారాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యురాలు.

శ్రీ రాజేశ్వరరావు సంతాపం

శ్రీ సుఖన్ మరణంపట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు, హర్యానా రాష్ట్ర కమ్యూనిస్టు సమితికి సందేశాన్ని పంపారు.

శ్రీ తమ్మారెడ్డి సంతాపం

భారత కమ్యూనిస్టుపార్టీ హర్యానా రాష్ట్ర సమితి కార్యదర్శి తిక్కారమ్ సుఖన్ మృతివల్ల హర్యానా రాష్ట్ర సమితికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ఒక టెలిగ్రామ్ పంపారు.

పార్టీ జాతీయ సమితి సభ్యులు, దీర్ఘకాలంగా పార్టీ సభ్యులైన శ్రీ సుఖన్ మృతి నాకు దిగ్భ్రాంతి కల్గించింది. ఆయన మృతి హర్యానా రాష్ట్ర పార్టీకి పెద్ద నష్టం అని శ్రీ తమ్మారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు.

ఆయన కుటుంబ సభ్యులకు, హర్యానా రాష్ట్ర పార్టీకి శ్రీ తమ్మారెడ్డి సంతాపం తెలియజేశారు.

(వి. వి.)

రాష్ట్రంలో వక్ఫ్ వనరుల అభివృద్ధికి పథకాలు

రాష్ట్ర సంస్థ అధ్యక్షులు శ్రీ రహమత్ అలీ వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, సెప్టెంబరు 3

రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు ఆస్తులు రు. 100 కోట్ల మేరకు వుండగలవని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు అధ్యక్షులు, శాసనసభ డిప్యూటీ స్పీకర్ అయిన శ్రీ నయ్యద్ రహమత్ అలీ నిన్నవిలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు.

వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీన పరచుకోవటానికి సంబంధించిన 1200 కేసులు కోర్టులలో విచారణలో వున్నాయని, వక్ఫ్ ఆస్తుల అద్దెలు పెంచటానికి సంబంధించి 6000 నోటీసులు జారీచేయబడినవని ఆయన తెలిపారు. విజయవాడలో రు 31 లక్షల లోను, పంగాగుట్టలో రు. 30లక్షల వ్యయంలోనూ రెండు ప్రాజెక్టులు నెలకొల్పబడుతున్నాయన్నారు.

నిజామాబాద్ జిల్లాలో దర్గానుండి వచ్చే ఆదాయాన్ని 238000 రూపాయలకు పెంపు చేయటం జరిగిందని, ఇది ఇంతకుముందు వచ్చే ఆదాయానికంటే 4 రెట్లు అధికమని ఆయన తెలిపారు.

నల్లొండజిల్లాలో దర్గాల నుండి వచ్చే ఆదాయం 7 వేల రూపాయలనుండి 20 వేల రూపాయలకు పెంపు చేయబడిందని అన్నారు.

కేంద్ర వక్ఫ్ శాఖ ఆర్థిక సహాయానికై మంత్రి శ్రీ అన్సారీ, శ్రీ రహమత్ అలీలు ఢిల్లీకి వెళ్ళినట్లు, రు. 5 నుండి రు. 10 లక్షల వరకు కేంద్రసాయం అవసరమవుతుందని అన్నారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు రు. 10 లక్షల ఋణం లభించిందని, ఇందులో రు. 3 లక్షలు ఏక్సైజ్ డిపార్టుమెంటులో చేయబడినవని తెలిపారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు తన వనరులను ఆదాయాన్ని పెంచు దిశగా కేంద్ర వక్ఫ్ బట్టాన్ని సవరించాలని వారు కోరారు.

రాష్ట్రంలో వక్ఫ్ వనరులను అభివృద్ధి పరచేందుకు గుంటూరు, నిజామాబాద్, పరకాల, కరీంనగర్‌లలో మార్కెటింగ్ లేక షాపింగ్ సముదాయాలను నెలకొల్పే ప్రతిపాదన వుందన్నారు.

ఇందుకుగాను 10 లక్షల రూపాయలతో త్రవ్వినిధి ఏర్పరచ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు వారు తెలిపారు.

నరకూరు గ్రామం దత్తత

ఇండియన్ పొటాష్ లిమిటెడ్ వారిచే

నెల్లూరు, సెప్టెంబరు 1

నెల్లూరు జిల్లా నరకూరు గ్రామంలో వ్యవసాయాభివృద్ధికోసం ఇండియన్ పొటాష్ లిమిటెడ్ వారు ఆ గ్రామాన్ని దత్తతతీసుకున్నారు

వ్యవసాయదారులు పంటలు పండించి శ్రీ దువ్వూరు వెంకటరామిరెడ్డిని అధ్యక్షులుగాను, శ్రీ కె. శంకరరెడ్డిని కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు.

పెట్టిన సాగు ఎద్దులను సద్వినియోగం చేయటం వ్యవసాయదారులు సహకార సంఘాలు ఏర్పరచుకుని, చీడ పీడల నుండి పశ్యరక్షణ చర్యలు, గ్రామీణ ప్రదర్శనా క్షేత్రాల వసతిని విద్యా కేంద్రంఏర్పాటు అధిక దిగుబడులకుగాను ఎస్టిమేటు పెంచుట ఈ సంస్థ ఆదర్శాలుగా వున్నాయి.

ఇండియన్ పొటాష్ సంస్థ అధికారి శ్రీ సత్తిరాజు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కోటేశ్వరరావు ఈ సంఘానికి సాంకేతిక సహకారం అందచేస్తున్నారు.

బన్మాలి, కృష్ణారెడ్డిలకు పి. హెచ్. డి.

తిరుపతి సెప్టెంబరు 1

ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్సు ఇంజనీరింగ్‌కొత్తులో శ్రీ బన్మాలి, తత్వశాస్త్రంలో శ్రీ డి కృష్ణారెడ్డిలకు శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం డాక్టరేట్ డిగ్రీలిచ్చేందుకు నిర్ణయించింది.

ఐదవ ప్రణాళికాంతానికి మరో 25 లక్షల ఎకరాల సాగు

మంత్రి శ్రీ వాసిరెడ్డి వెల్లడి: ప్రకాశం, గుంటూరుజిల్లాలలో వచ్చే ఏడాదితో డ్రైనేజ్ పనుల పూర్తి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 3

20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద ఐదవ ప్రణాళికాంతానికి రాష్ట్రంలో అదనంగా 25 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు కల్గించబడుతున్నట్లు రాష్ట్ర ఇరిగేషన్‌శాఖమంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ ప్రకటించారు.

25 లక్షల ఎకరాలు సాగులోకి రావటానికై విరుచు మంజూరు అయ్యాయని కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం చురుకుగా కొనసాగుతున్నదని వివరించారు. అవకాశాలు వుంటే "భవంతుని కృప" వలన 30 లక్షల ఎకరాలు సాగులోకి రావచ్చునని అన్నారు.

17 మధ్య తరహా ప్రాజెక్టులకు సంబంధించి గతంలో ప్రారంభించిన బదగా మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తున్నామని అన్నారు 14 ప్రాజెక్టులు పని పూర్తయిందని అన్నారు.

కర్నూలు జిల్లాలోని గాజులదిన్నె ప్రాజెక్టు, విశాఖపట్నం జిల్లాలోని తాండవ ప్రాజెక్టు నిర్మాణం 1977 జూన్‌కు పూర్తి కాగలవన్నారు. కడప జిల్లాలోని పులివెందుల ప్రాజెక్టు పని బదవ ప్రణాళిక అంతానికి పూర్తి కాదలదని అన్నారు ఈ 17 ప్రాజెక్టుల వలన రెండు లక్షల ఎకరాలు సాగులోకి రాగలవన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో

శ్రీకాకుళంజిల్లాలో మద్దువలస ప్రాజెక్టు, దండిగాం ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

మద్దువలస ప్రాజెక్టుకు రు. 5 కోట్ల వ్యయం, దండిగాం ప్రాజెక్టుకు 7 కోట్ల రూపాయల వ్యయం కాగలదు. ఒక్కొక్క ప్రాజెక్టుకు ప్రాథమికంగా రు. 20 లక్షలు మంజూరు చేశారు. ఈ రెండు ప్రాజెక్టుల వలన 60 వేల ఎకరాలు సాగులోకి రాగలవన్నారు.

రాష్ట్రంలో మరో 14 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభమవుతున్నది. అదనంగా మూడు లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యం లభించగలదు.

డ్రైనేజ్ పనులు

గుంటూరు ప్రకాశంజిల్లాలలో డ్రైనేజ్ పనులు 1977 జూన్‌నాటికి పూర్తి కాగలవని శ్రీ కృష్ణమూర్తినాయుడు ప్రకటించారు.

రెండు జిల్లాలలో డ్రైనేజ్ పనుల పూర్తికి మరో రు. 50 లక్షలు అవసరం తుంగభద్రకాల్వ, యితర కాల్వల నిర్మాణం చివరి భాగంలో వుందని చెప్పారు.

కృష్ణా, గోదావరి డెల్టాలలో ముడుగు నీటి పథకాలు, రిజర్వాయరు పథకాలు అమలు ఆరవ ప్రణాళికాంతానికి పూర్తి కాగలదని ప్రకటించారు. మొత్తం పూర్తి కావటానికి రు. 66 కోట్లు వ్యయం కాగలదన్నారు.

ఇంతవరకు 80 శాతంనిపూర్తయిందని చెప్పారు. దీని వలన రెండు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు.

మేజర్ ప్రాజెక్టులు

6 మేజర్ ప్రాజెక్టుల పని ప్రారంభమయిందని, వచ్చే సంవత్సరం జూన్‌కు నాలుగు ప్రాజెక్టుల పని పూర్తి కాగలదని అన్నారు. శ్రీకాకుళంజిల్లాలోని పెద అక్కులప్రాజెక్టు, విశాఖపట్నం జిల్లాలోని కోనాం ప్రాజెక్టు, నెల్లూరుజిల్లాలోని గండిపాలెం ప్రాజెక్టు, ఖమ్మంజిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టుల పని వచ్చే జూన్‌కు పూర్తవుతుందని అన్నారు.

పమ్మిలేరు రిజర్వాయరు నిర్మాణం 1978 నాటికి పూర్తి కాగలదని ప్రకటించారు. దీనివలన ఎనిమిదివేల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యం అభివృద్ధి అవుతుంది. ఈప్రాజెక్టుపై ఇంతవరకు రు. 2½ కోట్లు వ్యయమయింది.

నిర్మాణం పూర్తి గావటానికి మరో రు.2 కోట్లు అవసరం. ఈ సంవత్సరం రు. ఒక కోటి మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి బాగ్దానం చేశారు.

రు.15 లక్షలతో విజయవాడ ఆడిటోరియం నిర్మాణం

తుదినిర్ణయం జరిగినట్లు శ్రీ చనుమోలు వెల్లడి

విజయవాడ, సెప్టెంబరు 3

విజయవాడ ప్రభుత్వ హాస్పటల్‌కు ఎదురుగా మొండితోడలో కట్టించే "తుమ్మలపల్లి ఆడిటోరియం" నిర్మాణంపై ఎట్టకేలకు తుది నిర్ణయాన్ని నిన్న హైదరాబాద్‌లో తీసుకొనడం జరిగింది.

రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు నేడిక్కడ ఈ విషయాన్ని ప్రకటించారు.

శ్రీ విజయరంగారెడ్డి, శ్రీ చనుమోలు వెంకట్రావు, మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ దుర్గా సుబ్బారావు న్యాయశాఖ మంత్రి శ్రీ అనిల్ బాషా నిన్న కలుసుకున్నారు. ఆడిటోరియం నిర్మాణాన్ని పూర్తి చేయటంపై

విద్యార్థి ఫెడరేషన్ చరిత్ర

(2 వ పేజీ తరువాయి)

ప్రజలూ విద్యార్థులూ కూడ స్వాతంత్ర్యోద్యమాలు జరుపుకున్నారు.

తెలంగాణా పోరాటం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్‌తో కలవకుండా స్వతంత్రంగా ఉండసాగింది. కాబట్టి ఆ ప్రాంత ప్రజల పరిస్థితులలో మార్పు లేదు అందువల్ల అక్కడి స్వాతంత్ర్యానికి పూర్వమే ప్రారంభమైన పోరాటం అలాగే కొనసాగింపబడింది.

1947 ఆగస్టు 15 వ తేదీన ప్రభుత్వ నిర్బంధాన్ని ధిక్కరించి కాచీగూడ, అహ్మద్ హైదరాబాదు స్టూడెంట్సు యూనియన్ అనీనుపై జాతీయ జెండాను ఎగురవేశారు. 1947 సెప్టెంబరు 2 వ తేదీ సంస్థానం అంతటా జాతీయ జెండాలు ఎగుర వేసేందుకు కాంగ్రెసుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర మహాసభలు కూడా పిలుపునిచ్చాయి. విద్యార్థులు రాష్ట్ర మంతటా 144 వ సెక్షను ధిక్కరించి సమ్మెలు ప్రదర్శనలు చేసి జాతీయ జెండాను ఎగురవేశారు.

విముక్తి ఉద్యమం హైదరాబాదు సంస్థానంలో దాదాపు రెండు సంవత్సరాలు ప్రారంభించింది. ఆ పోరాటంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన వాళ్లెందరో మంది అమరవీరులలో కీర్తిశేషులు వనుమూరి వెంకటరెడ్డి యం వెంకటరెడ్డిలాంటి విద్యార్థి వీరులెందరో ఉన్నారు.

1948 సెప్టెంబరు మాసంలో కేంద్ర ప్రభుత్వ సైన్యాలు సంస్థానంలో ప్రవేశించి ఇండియన్ యూనియన్‌లో కలిసి వేశాయి. సంస్థానం ఇండియన్ యూనియన్‌తో చేరిన తరువాత ధరణ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందని ఎదురుచూడసాగారు ప్రజలు. అందువల్ల అస్వస్థతకు ప్రజలలో కలిగిన విముక్తి పోరాటం ప్రజల నుండి జారిపోసాగింది తరువాత 1970లో ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్‌లో ఒక భాగంగానే పనిచేయడం చేంది సమైక్య విద్యార్థి ఉద్యమ నిర్మాణానికి తోడ్పడుతున్నది

జాతియోద్యమంలోనూ, విద్యా సమస్యల పరిష్కారంలోనూ అనేక పోరాటాలు నడిపి అశేష త్యాగాలు చేసిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ పేటికీ తనవంతు పాత్ర కొనసాగిస్తూనే ఉన్నది.

నాడు జాతీయ స్వాతంత్ర్య ప్రధాన లక్ష్యంగా పనిచేసి నేడు జాతీయ పునర్నిర్మాణ ప్రధాన విధానంగా చేపట్టింది.

చైనా దురాక్రమణ కాలంలోనూ బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలోనూ దేశ రక్షణ కోసం పనిచేసి జాతీయ విద్యార్థి ఉద్యమంలో ఒక భాగంగా నిలబడింది.

ఉక్కు ఉద్యమంలోనూ, నిరుద్యోగ సమస్యా పరిష్కారంలోనూ, నిర్వహించిన పోరాటాలలో ఎనలేని త్యాగాలు చేసింది

ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని వైఆంధ్ర ఉద్యమాన్ని ప్రతిఘటించి ఆంధ్రప్రదేశ్ సమైక్యతను కాపాడటంలోనూ అయ్యవకాశ్ విప్లవ ప్రతీఘాత ఉద్యమాన్ని ప్రతిఘటించి దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుటలోనూ విద్యార్థులకు సేతగా నిలిచింది.

గర్వకారణమైన చరిత్ర

విద్యార్థులలో జాతీయ, వైజ్ఞానిక దృక్పథాలను పెంపొందించేందుకు కృషి చేసింది

విశ్వశాంతి పరిరక్షణలో, విముక్తి ఉద్యమాలకు తోడ్పడటంలో, సోషలిస్టు దేశాలతో స్నేహాన్ని, అంతర్జాతీయ యువజన, విద్యార్థి సమాఖ్యలతో సహకారాన్ని పెంపొందించే జీయులలో అశేషంగా పనిచేసింది.

దేశంలోని విద్యార్థి యువజన ఫెడరేషన్‌లు, కాంగ్రెసులోని వివిధ ప్రజాస్వామిక శక్తుల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నది.

నిత్యం విద్యా సంస్కరణల పేరుతో ఉత్పన్నమవుతున్న సమస్యల పరిష్కారానికి పూనుకుంటున్నది

నేడు దేశంలో ప్రజాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రకటించిన ఎమర్జన్సీని బలపరుస్తూ 20 అంశాల కార్యక్రమాన్ని అమలు పరచేందుకు అవసరమైన అమలు అభివృద్ధి మహోపథకాలు జయప్రదానికి తోడ్పడుతున్నది

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ నిత్యం విద్యార్థుల మధ్య ఉంటూ విద్యార్థుల సమస్యలు తీసుకొని పని చేస్తున్నది. కాబట్టే నేటికీ దేశంలోని ఏయితర విద్యార్థి సంఘం కంటె కూడ ఎక్కువ మంది విద్యార్థులను సమైక్యపరచి నాయకత్వం వహించ గలిగిన శక్తి సామర్థ్యాలను కలిగి ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్‌లో బాటనుండి పేటివరకు వివిధ స్థాయిలలో పని చేసిన నాయకులు, కార్యకర్తలు అనేకులు తరువాత దేశంలో వివిధరూపాలలో వివిధ స్థాయిలలో అభివాద ప్రజాస్వామిక ఉద్యమాలకు తోడ్పడుతున్నారు. అలాగే మరికొందరు వివిధ వృత్తులలో ఉన్నవారు కూడా తాము ఉన్నచోట స్థానాలలోనున్నా, సామాన్య కార్యకర్తలే వున్నా దేశసేవలోను, సంఘసేవలోను తమవంతు కర్తవ్యం నిర్వహిస్తున్నారు,

ఇంతటి పవిత్రమయిన చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ 40 వ వార్షికోత్సవాలు జరుపుకుంటున్న అవిరామ విద్యార్థి ఫెడరేషన్‌లో అంతర్భాగమయినందుకు పాత్రులైన విద్యార్థి ఫెడరేషన్ పట్యులకు సానుభూతి పరులకు శ్రేయోభిలాషులకు ఎంతో గర్వకారణం

నిత్యావసరవస్తువుల రేషనింగ్

తమిళనాడు

ఐ.ఎన్.టి యు.సి. విజ్ఞప్తి

మదురై సెప్టెంబరు 3

తమిళనాడులో అనేక జిల్లాలలో అనావృష్టి పరిస్థితి కొనసాగడంవల్ల పండించిన పరిగా పండే అవకాశం లేకపోవడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం నిత్య జీవితావసర వస్తువులకు రేషనింగ్ ప్రవేశపెట్టాలని తమిళనాడు నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

50 మందికి మించి కార్మికులున్న పరిశ్రమల్లో యజమానులు చొరవతీసుకొని నిత్య జీవితావసర వస్తువులను సరఫరా చేయాలని ప్రజలకు ఎక్కువ సంఖ్యలో చౌకదిరోపుల తెరవాలని కార్యవర్గం సూచించింది.

నిన్న సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని నేడు పత్రికలకు పంపుతున్నట్లు చేశారు.

'తీర్మానాలు' నాయకత్వానగల ట్రేడ్ యూనియన్‌లు పార్టీలకతీతంగా తమవిధిని నిర్వహిస్తున్నాయని కార్మికులు సంఘ విద్రోహుల వలలో తప్పుతోవపట్టరాదని విజ్ఞప్తిచేసింది

కార్మికుల ప్రాణిద్యం ఎత్తకం వల్ల రాష్ట్రంలో నూతన వాతావరణం నెలకొని నిర్మాణాత్మకమయిన సహకారం పార్టీలమీద కొంతకి దోహదమైందని కార్యవర్గం తెలియచేసింది.

తొలుత పరిశ్రమలో సమాన వేతన పద్ధతిని త్వరితంగా అమలు చేయాలని పత్రిక్షాన్ని కోరింది

జాతీయ సంక్షోభం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రసావించి ప్రభుత్వం మూలధనాన్ని పెంచి స్పిన్నింగ్ మిల్లులకు సహాయపడాలని కార్యవర్గం కోరింది

కేంద్ర అధ్యయన బృందం చర్చలు

కొయంబత్తూరుజిల్లా అధికార్లతో

కోయంబత్తూరు సెప్టెంబరు 3

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టరు కరువు నివారణపై కేంద్ర అధ్యయన బృందం సభ్యులు శ్రీ ఎ.వి. జేసన్ విన్న కరువు నివారణ చర్యలను అమలుపరచడంలో కోయంబత్తూరుజిల్లా అవసరాలను ఇరించి అందజేసేందుకు జిల్లా అధికారులతో చర్చలు జరిపారు.

జిల్లాలో వర్షాభావం వల్ల ఉత్పన్నమయిన పరిస్థితిని, వరిసాగు జిల్లాలోని రిజర్వాయర్లలో తక్కువ నీళ్లలు, వ్యవసాయం వ్యవసాయ కార్మికులపై దాని ప్రభావంపై ఈ చర్చలు జరిగాయి

తరువాత కోయంబత్తూర్, పల్లడం ధరపురం తాలూకాలలో అనావృష్టికి గురైన ప్రాంతాలను ఆయన సందర్శించి కరువు నివారణ చర్యలు అమలును పరిశీలించారు.

కేంద్రప్రభుత్వానికి సమర్పించే తమ నివేదికను తుది రూపమిచ్చేముందుగా కేంద్ర బృందం సభ్యులు ఈ వారం చివర మద్రాసులో రాష్ట్ర అధికారులతో చర్చలు కొనసాగనున్నవి ఆయన పత్రికలవారికి చెప్పారు

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తన నివేదిక సమర్పించింది కేంద్రం ఇప్పటికే రు 7½ కోట్ల సహాయాన్ని అందించింది కేంద్ర బృందం నివేదికల ప్రాతిపదికపై అదనపు సహాయం అందించ కలుగుతుందని శ్రీ గణేశన్ తెలియ చేశారు.

గుడివాడ గ్యాంగ్ మేస్త్రీకి జరిమానా

వారాంతపు సెలవు వాడుకున్నందుకు

గుడివాడ సెప్టెంబరు 3

గుడివాడ రైల్వేస్టేషన్‌లోని 7 వ నెంబరు గ్యాంగ్ వారాంతపుసెలవును వినియోగించుకొన్నందుకు గ్యాంగ్ మేస్త్రీకి రు.8 జరిమానాను గుడివాడ రైల్వే పి డబ్ల్యు ఐ. విధించారు.

జూలై 23వ తేదీన మామూలుగా డ్యూటీ చేశాక, అదేరోజు రాత్రి పి డబ్ల్యు ఐ ఉత్తర్వుపై సంతకాలు చేశారు. అయితే గ్యాంగ్‌కు 24 వ తేదీన వారాంతపు సెలవు 23 వ తేదీ పగలు రాత్రి పనిచేయడంవలన శనివారంకూడా పనిచేసినట్లయింది. 24 వ తేదీ శనివారం తీసుకోవలసిన వారాంతపు సెలవును 25 వ తేదీ ఆదివారం పి డబ్ల్యు ఐ.కి తెలియజేసి వాడుకున్నారు ఇందుకుగాను పి డబ్ల్యు ఐ. అన్యాయంగా గ్యాంగ్ మేస్త్రీపై జరిమానా విధించారు. (పి.పి.)

హత్యానేరంపై ముగ్గురికి 5 ఏళ్ళ కఠినశిక్ష విధింపు

బొంబాయి, సెప్టెంబరు 2

శ్రీమూర్తి పత్రిక సంపాదకులు శ్రీ డి డి పుండక్ (35)ను హత్యచేశారన్న ఆరోపణపై బొంబాయి సిటీ సెషన్స్ కోర్టు రిజర్వ్‌బ్యాంకు క్లర్కుతో సహా ముగ్గురికి ఆజీవిత సంవత్సరాల కఠిన శిక్షను విధించింది.

శ్రీ పుండక్ బ్యాంకు అకౌంట్‌లో రు. 2.4 లక్షలు వున్నాయని చెప్పగా ఆయనకు పై ముగ్గురు అన్న మాటలు విని ఆయన భార్యతో కేవలం రు 10 మాత్రమే వున్నాయని తెలుపుమని అనంతరం కొట్టి చంపారని ప్రాసిక్యూషన్ తెలిపింది.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ 740 కి. హె.

6.00 వందేమాతరం: 6.10 భక్తిరంజని: 6.40 సుప్రభాతం 6.45 పొంగల్ పనులు, 6.55 కవితాంజలి 7.15 జానపదగేయాలు, 7.30 స్తుతి మాల 7.45 చిత్రసీమ, మనసు-మాంగల్యం ఓ పేద కథ మహాకవి క్షేత్రయ్య అనాదన, 8.30 విశాలాంధ్రలో జరిగిన సంగీతపోటీల నుండి కొన్ని భాగాలు, 9.45 ఈనాటపు పాట 9.50 చిత్రసీమ: బడిపంతులు, ధైర్యవంతుడు, ముగ్గురమ్మల ముద్దుబిడ్డలు 10.00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

మధ్య ప్రసారము II

12.05 సంగీతసుధ: రాధ, జయలక్ష్మి: గానం 12.40 కార్మికుల కార్యక్రమం: 1.00 చిత్రసీమ, మనస్సుల్లో దేవుడు రైతుకుటుంబం పల్లెటూరిచిన్నోడు, దేవుడు చేసిన పెళ్ళి తరువాత, జీవనతరంగాలు, 1.20 పాడి పంట, 1.30 రంగవల్లి 2.10 భాల నోదం. 3.00 రాజేశ్వరీ విలాస్ కాస్టింగ్, సంక్షిప్త శబ్దచిత్రం 4.00 ప్రసార సమాప్తి

5.30 లలిత సంగీతం. 5.45 సంగీత సుధ 6.05 స్థానిక సమాచారాలు 6.35 గ్రామసీమలు, 6.55 మాటా మంతీ 7.15 ఇదు వారికి 7.45 ఈనాటి వివరాలు 8.00 మీరు కోరిన పాటలు, 8.30 గెస్ అవ్ ది మంత్ 8.45 వాద్యగోష్ఠి, 9.30 ఏకరాదాదిలో జరిగిన సంగీతపోటీల నుండి కొన్ని భాగాలు, 10.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

657.1 మీ. (184. కి. హె.)

6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని, 6.40 సూక్తిముక్తావళి 6.50 పొంగల్ పనులు 7.15 జానపద గేయాలు, 7.30 కాదు మీలాంటి సంగీతరూపకం; రచన: కందుకూరి రామభద్రరావు 8.25 కొత్తపుడులు 9.30 బొమ్మాళ్లు, 9.10 మహేంద్రవాడ దాసనకొత్త గానం, అన్నవరపు రామస్వామి: వయోలిన్ పి హెచ్. కృష్ణమూర్తి మృదంగం, 10.10 ప్రసార సమాప్తి

11.45 చిత్రతరంగిణి, 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రతరంగిణి: 1.20 పనిపాటలు 1.30 రంగవల్లి: శ్రీకార్యక్రమం 2.10 కోటివలి ప్రకాశరావు: వయోలిన్ జె సింహాచలంతో మృదంగం, 3.30 శ్రీ రాజేశ్వరీవిలాస్ కాస్టింగ్, సంక్షిప్త శబ్దచిత్రం, 4.00 ప్రసార సమాప్తి

5.30 లాలగుడి జి. జయరామన్: వయోలిన్ 5.45 హిందీపాఠం. 6.05 పొన్నాపొగడ, 6.25 స్థానిక ప్రకటనలు, 6.30 యువతరాజి గాత్ర సంగీతం 7.00 రవ మదురి. 7.15 వందేమాతరం, 7.45 హైదరాబాదు వలె 8.30 కరవదనోదరి 8.45 దీక్ష - చిన్నారులకి 9.10 బాధ్యతాబంధం 9.15 భారత భారతి: జయదేవుని సంగీతం. 9.30 సంగీతకళ (హైదరాబాదు నుండి) 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

ప్రసారము I

6.00 వందేమాతరం: ఉదయరాగం. 6.05 భక్తిరంజని. 6.40 ప్రసార వివరాలు 6.45 సూక్తిముక్తావళి 35 నుండి సంగీతం ఇ ఏ మూర్తి విజయేశ్వరరావు: గానం, 7.45 మధురిమ.

ప్రసారము-II

12.30 నుండి (I II, ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు ఒకటివలె

ప్రసారము III

5.30 గిరిజనుల కార్యక్రమం, ఉదయకిరణాలు, ప్రత్యేక రూపం సమర్పణ: కనకారావు సలాది. 6.25 ప్రసారవిశేషాలు, 6.45 చిత్రతరంగిణి, 6.50 ఉపకారాంతులు, 8.00 మహాపూర్ణాంధ్ర కవుల రాటవులలో అంధకారంలోనికి తాత యతనివివరణ 8.15 వయోలిన్. 9.30 సంగీతకళ 1.30 తాతావరణ సూచన ప్రసారసమాప్తి (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె

తిరుపతి

ప్రసారము I

6.00 వందేమాతరం. సుప్రభాతం 6.05 కార్యక్రమ వివరణ. 6.10 భక్తిరంజని 6.40 సుభాషితాలు ఎస్ పోతు సుందరశర్మ 7.45 చిత్రాంజలి మూడిన దేవుడు చేసిన మనుషులు. పెళ్ళికూతురు 8.30 జర్జాటక సంగీతం. 5.00 జర్జాటక సంగీతం ఆయా విద్యాసం: అన్నవరపు సత్యం, కోలు

12.05 చిలకూరి మహోత్సవ క్షేత్రము నుండి 12.40 కార్మికుల కార్యక్రమం ఆర్ శ్రీనివాసన్ బృందం 1.00 సంగీతం

5.45 గీతగుచ్ఛ 6.35 వల్లి ప్రాంతాల 8.00 నాగరంగాని పూజ, ఆకుమంతులు జీ తరంగం. దేవత, ఏకవీర భట్టివిక్రమార్క, వనితమనుషులు, పూజ వరం, 9.30 వందేమాతరం.

మన రవాణా శాఖామాత్యులు

శ్రీ చేబ్రోలు హనుమయ్యగారికి

నేడు సన్మానం జరుగుతున్న సందర్భంగా

నా హృదయపూర్వక శుభాకాంక్షలు

★

ఈ సందర్భముగా శ్రీ కొత్త రఘురామయ్యగారికి

శ్రీ సంజయ్ గాంధీగారికి,

శ్రీ జలగం వెంగళరావుగారికి నా కృతజ్ఞతలు.

*

చంద్ర కిశోర్

ప్రొప్రయిటర్: జ్యోతి మెడికల్ స్టోర్స్, చలపల్లి

లక్ష్మీపురం బిల్డింగ్ కో-ఆపరేటివ్ సొసైటి వైస్ ప్రెసిడెంట్,

నేడు విడుదల! ఉదయం ఆటతో

విజయవాడ...అలంకార్
వైజాగ్.....సంగీత్ A.C.
గుంటూరు..నాజ్ థియేటర్
నెల్లూరు...మాధవ్

రణధీర్ కపూర్
సర్దీన్ బాబీ
అరుణా ఇరాని
అస్రాని, రంజిత్
మదన్ పురి &
అశోక్ కుమార్

రామ్ B.C. సమర్పించు
ఎవర్‌గ్రీన్ పిక్చర్స్

భేరి

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: బబ్బీ సోనీ, కథ: గుల్షన్ నందా
సంగీతం: R.D. బర్మన్, త్రిభువన్
VEEKAY

ప్రతిఒక్కరు తెలుసుకోవాలనుకొంటారు

నేను ఏవిధంగా వీటితో ఎక్కువ పట్టగల్గుతున్నానాఅని

అదంతా అదృష్టమని కొంతమంది అనుకొంటారు. కాని అసలు సంగతి నాకు మాత్రం తెలుసు. అదేమంటే నేను వుపయోగించే వలలు నిర్లాన్ నైలాన్ ఫిష్‌నెట్ ట్వయిన్‌తో తయారుచేయబడ్డాయి. అవి చాలా దృఢంగా, పొగే గుణముగలిగి, తెగకుండా వుంటాయి. కాబట్టి పెద్ద పట్లు పట్టటానికి సహాయపడతాయి.

అంతేగాక, నిర్లాన్ నైలాన్ ఫిష్‌నెట్ ట్వయిన్ విశిష్ట లక్షణములు కలిగి వున్నది.

దీర్ఘకాల మన్నిక: కారణం సముద్రపు నీటి వల్ల ఎలాంటి నష్టమూ కల్గుగదు.

నీటిని పీల్చుకొనదు: వలపై 'భారాన్ని' తగ్గిస్తుంది.

బరువు తక్కువ: దీనిని సులభంగా మోయవచ్చును మరియు ముడత పెట్టవచ్చును.

నా విజయానికి రహస్యం
నిర్లాన్ నైలాన్ ఫిష్‌నెట్ ట్వయిన్

Nirlon

నిర్లాన్ సింథెటిక్ ఫైబర్స్ & కెమికల్స్ లిమిటెడ్
11/1 బి, హూజేస్ రోడ్, మద్రాసు 600 018
నిర్లాన్ హౌస్, డా. అని బిసెంట్ రోడ్, బొంబాయి 400025

Interpub/NIR/13/76 TL

రేడియో

ఆదివారం - సెప్టెంబరు 5
శక 1898 ... భాద్రపద 14

రచన: కందుకూరి రామభద్రరావు 8.25 కొత్తపుడులు 9.30 బొమ్మాళ్లు, 9.10 మహేంద్రవాడ దాసనకొత్త గానం, అన్నవరపు రామస్వామి: వయోలిన్ పి హెచ్. కృష్ణమూర్తి మృదంగం, 10.10 ప్రసార సమాప్తి

11.45 చిత్రతరంగిణి, 12.40 కార్మికుల కార్యక్రమం 1.00 చిత్రతరంగిణి: 1.20 పనిపాటలు 1.30 రంగవల్లి: శ్రీకార్యక్రమం 2.10 కోటివలి ప్రకాశరావు: వయోలిన్ జె సింహాచలంతో మృదంగం, 3.30 శ్రీ రాజేశ్వరీవిలాస్ కాస్టింగ్, సంక్షిప్త శబ్దచిత్రం, 4.00 ప్రసార సమాప్తి

5.30 లాలగుడి జి. జయరామన్: వయోలిన్ 5.45 హిందీపాఠం. 6.05 పొన్నాపొగడ, 6.25 స్థానిక ప్రకటనలు, 6.30 చిత్రతరంగిణి, 6.50 ఉపకారాంతులు, 8.00 మహాపూర్ణాంధ్ర కవుల రాటవులలో అంధకారంలోనికి తాత యతనివివరణ 8.15 వయోలిన్. 9.30 సంగీతకళ 1.30 తాతావరణ సూచన ప్రసారసమాప్తి (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె

తిరుపతి

ప్రసారము I

6.00 వందేమాతరం. సుప్రభాతం 6.05 కార్యక్రమ వివరణ. 6.10 భక్తిరంజని 6.40 సుభాషితాలు ఎస్ పోతు సుందరశర్మ 7.45 చిత్రాంజలి మూడిన దేవుడు చేసిన మనుషులు. పెళ్ళికూతురు

8.30 జర్జాటక సంగీతం. 5.00 జర్జాటక సంగీతం ఆయా విద్యాసం: అన్నవరపు సత్యం, కోలు

12.05 చిలకూరి మహోత్సవ క్షేత్రము నుండి 12.40 కార్మికుల కార్యక్రమం ఆర్ శ్రీనివాసన్ బృందం 1.00 సంగీతం

5.45 గీతగుచ్ఛ 6.35 వల్లి ప్రాంతాల 8.00 నాగరంగాని పూజ, ఆకుమంతులు జీ తరంగం. దేవత, ఏకవీర భట్టివిక్రమార్క, వనితమనుషులు, పూజ వరం, 9.30 వందేమాతరం.

మార్కెట్ ధరలు

విజయవాడ, సెప్టెంబరు 3

విజయవాడ అగ్రికల్చరల్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 2.9.76 నాటి రోజు ధరలు క్వింటాల్ పక్షి వంటి అక్కులు, పప్పులు మినహా)

ధాన్యం

	మచిలీ.	అక్కుబ్బ
విజయవాడ	102.00	93.00

బియ్యం

విజయవాడ	165.00	158.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	140.00	29 .00
నాగమండ్రి	135.00	280.00
గుంటూరు	138 00	280 00

	పెసలు	శనగలు
విజయవాడ	120.00	140 00
నాగమండ్రి	—	—
గుంటూరు	127.00	170.00

వేరుశనగ

	పప్పు	కాయ
విజయవాడ	—	720.00
నంద్యాల	420.00	670.0

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	257.50	239 5
తాడేపల్లి గూడెం	246.00	225.00

ధనియాలు

విజయవాడ	610.00

ప్రత్తి

	పాలం.	లక్ష్మి
ఆదోని	—	—

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	355.00	335 00
కడప	297.00	278.00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	600.00	700.00
పాలకొల్లు	600 00	700.00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	640.00	430.00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	370.00	300.00

బొంబాయి

బంగారం స్టాండర్డ్ 10 గ్రాముల	636.0
వెండి స్టాండర్డ్ (కిలో)	1131.00

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రామచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004, R. No. 1138/57